

## నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఏప్రిల్ 21
నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు,

2లో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 22, ఏప్రిల్ 2026 | 16 పేజీలు


# నెత్తుటి ధారలు

## ప్రాణాలను మింగేస్తున్న రహదారులు!



- రోజుకో ప్రమాదం.. గాలిలో కలిసిపోతున్న నిండు ప్రాణాలు
- ఒక్క క్షణం.. జీవితాంతం కన్నీళ్లు
- నడిచినా ప్రమాదం.. నడిపినా ప్రమాదం..
- ఇదే జిల్లాలో రోడ్ల దుస్థితి!

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో రహదారి పరిస్థితి రోజురోజుకీ మరింత భయానకంగా మారుతోంది. ఒకప్పుడు అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచిన రహదారులే ఇప్పుడు ప్రాణాలను బలిగొనే మృత్యుదారులుగా మారిపోయాయి. ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు సాయంత్రానికి సురక్షితంగా తిరిగి వస్తారా అన్న అనుమానం ప్రతి కుటుంబాన్ని వెంటాడుతోంది. రహదారులపై ప్రయాణం అంటే ఇప్పుడు భయం, ఆందోళనల మేళవింపుగా మారింది.జిల్లాలోని ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎక్కడ చూసినా గుంతలతో నిండిన రోడ్లు, ఊడిపోయిన తారు, పగుళ్లు పడిన మార్గాలు కనిపిస్తున్నాయి.

వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. నీటితో నిండిన గుంతలు లోతు తెలియకుండా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఎక్కువగా ప్రమాదాలకు బలవుతున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలు జిల్లాలో భయానక వాతావరణాన్ని సృష్టించాయి. కుటుంబ పోషణ కోసం బయలుదేరిన తండ్రి తిరిగి రాకపోవడం,

2లో..



# వేసవి క్రీడా శిబిరాలు

- ఈనెల 24 నుంచి జూన్ 7 వరకు నిర్వహణ
- 14 సంవత్సరాల లోపు బాల బాలికలు అర్హులు
- శిబిరాల నిర్వహణకు నిధులు విడుదల
- శిబిరాల నిర్వహణకు క్రీడల శాఖ అధికారుల చర్యలు



2వ పేజీలో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
విద్యార్థులకు వేసవి సెలవులు ఈనెల 24 నుంచి ఇవ్వనున్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఇప్పటికే వేసవి సెలవులు ప్రకటించారు. జూన్ 1న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు వేసవి సెలవులు అనంతరం పున ప్రారంభం కానున్నాయి. పాఠశాలలు జూన్ 12న పున ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా అనవసరపు

### నకిలీ కేవైసి తో బ్యాంకు ఖాతాదారుల..

# డబ్బులు లూటీ

- నలుగురు నిందితులను అరెస్టు
- రూ.2,42,10,000 నగదు, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం
- నిందితుల్లో బ్యాంకు ఉద్యోగులు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఏప్రిల్ 21
నకిలీ కేవైసి తో బ్యాంకు ఖాతాదారుల డబ్బులు కాజేసిన ముఠా ను దేవరకొండ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు కోట్ల నలభై రెండు లక్ష పదివేల రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్

2వ పేజీలో..







## నెత్తుటి దారులు..
### మొదటి పేజీ తరువాయి..

ఉద్యోగానికి వెళ్లిన యువకుడు మృతదేహంగా మారడం, విద్యార్థులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ప్రజలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఒక్క క్షణంలో కుటుంబాలు ఛిద్రమవుతున్నాయి. తల్లిదండ్రుల ఆశలు చిద్రమవుతున్నాయి. చిన్నారులు అనాథలవుతున్నారు. ప్రమాద స్థలాల్లో వినిపించే అరుపులు, ఆసుపత్రుల వద్ద కనిపించే కన్నీళ్లు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. రోడ్లపై కనీస భద్రతా ప్రమాణాలు కూడా పాటించక పోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మార్చుతోంది. హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రాత్రివేళల్లో సరైన లైటింగ్ లేకపోవడం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వంటి అంశాలు ప్రమాదాలకుకారణమవుతున్నాయి. ప్రమాదకర మలుపుల వద్ద సూచనలు లేకపోవడం వల్ల వాహనదారులుఅయోమయంలో పడుతున్నారు. కొన్ని చోట్ల రహదారి పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. భారీ వాహనాల రాకపోకలతో రోడ్లు త్వరగా దెబ్బతింటున్నాయి. నాణ్యతలేని పనులు, కాంట్రాక్టర్ల నిరక్ష ్యం, పర్యవేక్షణ లోపం వల్ల కొత్తగా వేసిన రహదారులు కూడా కొద్ది రోజుల్లోనే పాడైపోతున్నాయి. రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించినప్పటికీ అవి సక్రమంగా వినియోగం కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన కనిపించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే అధికారులు స్పందించడం, తాత్కాలికంగా గుంతలు పూడ్చడం, ఫోటోలు తీసి పనులు పూర్తయ్యాయని చూపించడం వంటి చర్యలు సమస్యను పరిష్కరించలేక పోతున్నాయి. బాధిత కుటుంబాలకు సరైన సహాయం అందకపోవడం మరో బాధాకర అంశంగా మారింది. రోడ్ల దుస్థితి వల్ల అత్యవసర సేవలు కూడా ప్రభావితమవుతున్నాయి. అంబులెన్స్‌లు సమయానికి చేరుకోలేకపోవడం వల్ల గాయపడిన వారు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్ల పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తోంది. రహదారుల సమస్య కేవలం ప్రమాదాలకే పరిమితం కాకుండా జిల్లా అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఆలస్యం అవుతోంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగులు సమయానికి పనులకు చేరుకోలేకపోతున్నారు. వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయి. మొత్తం మీద రహదారుల దుస్థితి జిల్లా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సమగ్ర ప్రణాళికతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని కోరుతున్నారు. నాణ్యమైన పనులు చేయించడం, క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం అత్యవసరమైంది. బాధ్యత వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణం విలువ తెలిసేలోపే ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ నెత్తుటి దారులు ఇంకా ఎన్ని కుటుంబాలను కన్నీటి మయం చేస్తాయో అన్న ఆందోళన ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. అధికారులు వెంటనే స్పందించి రహదారులను సురక్షితంగా మార్చకపోతే ఈ రక్తపాతం ఆగే సూచనలు కనిపించడం లేదు.

#### ప్రధాన రోడ్లన్నీ గతుకుల రోడ్లే...

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రధాన రోడ్లన్నీ గతుకుల రోడ్లుగామారాయి. తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి నుంచి ధర్మారం వెళ్లే రోడ్డు, బొమ్మల రామ్నార మండలంలో చీకటి మావిడి నుంచి మర్యాల వెళ్లే రోడ్డు, సోలిపేట నుంచి తిమ్మాపురం వెళ్లే రోడ్డు, బొమ్మలరామారం నుంచి పర్వత పురం వెళ్లే రోడ్డు, మర్యాల నుంచి పిల్లిగుండ్ల తండా వెళ్లే రోడ్డు, చీకటిమామిడి నుంచి లక్ష్మీ తండాకు వెళ్లే రోడ్డు, బొమ్మలరామారం నుంచి మల్యాల కు వెళ్లే రోడ్డు అడుగు తీసి అడుగు వేయ లేనంత అధ్వానంగా మారాయి. తరచూ ఈ రోడ్డు పై వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే రామన్నపేట మండలంలోని రామన్నపేట నుంచి ఎన్నారం మీదిగా అమ్మనబోలు క్రాస్ రోడ్ వరకు వెళ్లే రోడ్డు, రామన్నపేట నుంచి జనంపల్లి వయా కక్కిరేణి వరకు వెళ్లే రోడ్డు మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడ్డాయి .చౌటుప్పల్ మండలంలో చౌటుప్పల్ హైవే నుంచి వలిగొండ వెళ్లే రోడ్డు సుమారు రెండు కిలోమీటర్లు అడుగు తీసి అడుగు వేయ లేనంత పరమ చెత్తగా తయారై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటూ నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రయాణికులు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో గుడిమల్కాపురం నుంచి వయా సర్వేల్ మీదిగా లింగంవారి గుడి వెళ్లే రోడ్డు, సర్వేల నుంచి మల్లారెడ్డిగూడెం వయా గుజ్జ వరకు వెళ్లే రోడ్డు, నారాయణపురం నుంచి వాయిల పల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న ది. పోచంపల్లి మండలంలో చౌటుప్పల్ నుంచి పోచంపల్లి వెళ్లే రోడ్డు, పోచంపల్లి నుంచి పిల్లాయిపల్లి వెళ్లే రోడ్డు, గౌస్ కొండనుంచి పెద్ద రావులపల్లి వెళ్లే రోడ్డు, పోచంపల్లి నుంచి నారాయణగిరికి వెళ్లే రోడ్డు, పోచంపల్లి నుంచి బీబీనగర్ వెళ్లే రోడ్లన్నీ పరమ చెత్తగా మారి తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు . గుండాల మండలంలో గుండాల మండల కేంద్రం నుంచి వయా నూనెగూడెం మీదుగా సూర్యాపేట జనగామ రోడ్డు వరకు, గుండాల మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడిగ మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు,మాసా న్ పల్లి నుంచి వయా సీతారాంపురం మీదుగా వెల్మజాల వరకు వెళ్లే రోడ్డు , జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి వయా తుర్కల షాపురం నుంచి దేవరుప్పుల క్రాస్ రోడ్డు వరకు వెళ్లే బీటీ రోడ్డు , జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి అంబాల వరకు వెళ్లే రోడ్డు, జామ చెట్ల బావి నుంచి వయా కొండాపురం మీదుగా రామ్నార వెళ్లే రోడ్డు మోకాళ్ళ లోతు అడుక్కో గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని నిత్యం ప్రాణాలు గాలిలో కలవాల్సిన దుస్థితి నెలకొన్న తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవని సంబంధిత గ్రామాల ప్రజానీకం అధికారులపై దుమ్మెత్తు పోస్తున్నారు. ఏ రోడ్డు ప్రమాదం ఏ నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకుంటుందోనని గుండాల మండల ప్రజలు బిక్కుబిక్కుమంటు ప్రయాణం చేయాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అడ్డగూడూరు మండలంలోని చౌళ్ళ రామారం క్రాస్ రోడ్ నుంచి వయా అడ్డగూడూరు మీదుగా మనాయికుంటకు వెళ్లే రోడ్డు, చౌళ రామ్నార నుంచి జానకిపురం వెళ్లే రోడ్డు, కొండపేట నుంచి వెల్దేవి గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ పరమ చెత్తగా మారాయి. మోత్కూరు మండల కేంద్రం నుంచి వయా ఖపురాయపల్లి మీదుగా రాయగిరి వెళ్లే రోడ్డు 7 కిలోమీటర్ల రోడ్డు 7 సంవత్సరాల గడిచిపోతున్న నేటికీ గతుకుల రోడ్డు రూపురేఖలు మారకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడమే కాకుండా అనేకమంది ప్రయాణికుల నిండు ప్రాణాలు గాల్లో కలిసిన సంఘటన సైతం లేకపోలేదు.

## వేసవి క్రీడా శిబిరాలు
### మొదటి పేజీ తరువాయి..

వ్యాపకాలు పెట్టుకోకుండా ఉండేందుకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు గాను వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వేసవి క్రీడా శిబిరాల నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు నిధులు కూడా విడుదల చేసింది. క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల 24 నుంచి జూన్ 7 వరకు వివిధ క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు శిక్షణ ఇస్తారు. నిధులను కూడా విడుదల చేయడంతో క్రీడల శాఖ అధికారులు క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 10 శిక్షణ శిబిరాలకు అనుమతిచ్చారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు గాను వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు ఈనెల 23 లోపు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 24 నుంచి శిక్షణ శిబిరాలు ప్రారంభమవుతాయి. కోకో, వాలీబాల్, తైక్వాండో, అథ్లెటిక్స్, కబడ్డీ, తదితర క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, తిరిగి సాయంత్రం ఐదు గంటల నుంచి 7 గంటల వరకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 14 సంవత్సరాల లోపు పిల్లలు క్రీడల్లో పాల్గొనవచ్చు. విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పూర్తి వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలి. క్రీడా వివరాలు, గ్రామం, ప్రదేశం తదితర వివరాలతో ఈనెల 23 లోగా జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. క్రీడా శిబిరాల నిర్వహణకు ప్రభుత్వము సూర్యాపేట జిల్లాకు 60 వేల రూపాయలు విడుదల చేసింది. ఒక్కొక్క శిక్షణ ఇచ్చే వారికి ఐదు వేల రూపాయల చొప్పున 10 మందికి 50 వేల రూపాయలు ఇవ్వనున్నారు. మిగిలిన 10 వేల రూపాయలు ప్రథమ చికిత్స, సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఖర్చు చేస్తారు. ఈ శిక్షణా శిబిరాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయి. క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయి. తద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు, వారిలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు క్రీడా శిబిరాలు ఉపయోగపడతాయని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వము వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ వేసవి క్రీడా శిబిరాలను ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. సూర్యాపేట జిల్లా తో పాటు నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా శిబిరాలు నిర్వహించనున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో లలిత కళలపై విద్యార్థులకు ఈనెల 26 నుంచి 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. నృత్యం, పేరిణి నృత్యం, ఆర్ట్, క్రాఫ్ట్, తబలా, మ్యూజిక్, కోలాటం, డ్రాయింగ్, తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో పాల్గొనే ఉత్సాహం కలిగిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 20 రూపాయలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 50 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. దరఖాస్తు చేసే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆయా పాఠశాలల నుండి స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు ఆధార్ కార్డు తీసుకొని రావాలని బాల భవన్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో బోర్ కొట్టకుండా సమయాన్ని వృధా చేసుకోకుండా ఉండేందుకు గాను ఈ శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

## నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
### మొదటి పేజీ తరువాయి..

భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి పౌరసరఫరలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కో ఆపరేటివ్ తదితరశాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో రబీ దాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం పరిశీలించినట్లయితే నల్గొండ నియోజకవర్గంలోనే 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ,ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు. ఇంకా 10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని, ఎక్కువగా ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు. మంగళవారం నుండే యుద్ధ ప్రాతిపదికన రాత్రి ,పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలని ,ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రానున్న వారం, పది రోజుల్లో రబీధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని, షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, జిల్లాలో 6 మిల్లులు సీజ్ చేయడం వల్ల వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ రానున్న వారం,10 రోజుల్లో 90!! ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని,, ప్రత్యేకించి పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామని, ఎస్డిఎఫ్ నిధులతో పాటు, సిసి రోడ్లు, ఇతర పనులు నడుస్తున్నాయి. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్టీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నకిలీ కేవైసితో బ్యాంకు ఖాతాదారుల డబ్బులు లూటీ
### మొదటి పేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కేంద్రంలో మంగళవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియా సమావేశము లో వివరాలు వెల్లడించారు. దేవరకొండ ఎస్ బి ఐ అగ్రికల్చరల్ కమర్షియల్ బ్రాంచిలో కాంట్రాక్ట్ పద్ధతిలో హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణి తనకున్న సాంకేతిక పరిజ్ఞానం తో బ్యాంక్ సిబ్బందికి కంప్యూటర్ పనుల్లో సహాయం చేసేవాడు. ఆ చనువుతో సిబ్బంది లాగిన్ పాస్వర్డ్ లను తెలుసుకుని లాగిన్ అయి బ్యాంకు లోని ఇతర ఎస్ బి ఐ బ్రాంచి ల లోని ఖాతాలను గమనించేవాడు. ఆపరేట్ చేయని ఖాతాల్లో డబ్బులు ఉండటాన్ని గమనించిన చక్రపాణి వాటిని కొట్టేయ్యాలని పథకం వేసాడు. పనిచేస్తున్న బ్రాంచిలో డబ్బులు కాజేస్తేదొరికిపోతామని భావించి..అదే ఎస్బిఐ బ్యాంకు బ్రాంచిలను ఖాతాలపై దృష్టిసారించాడు. ఈ క్రమములో నే అతనికి సూర్యాపేట ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ లో పనిచేసే బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులు తో పరిచయం ఏర్పడింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు , అప్పుల కారణంగా అక్రమంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న చక్రపాణి, రామాంజనేయులు తో కలిసి మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ఖాతాలలో ఎక్కువగా డబ్బులు ఉండి గత కొన్ని సంవత్సరాలుగా ట్రాన్సాక్షన్ లు జరగని 10 ఇనాక్టివ్ బ్యాంక్ ఖాతాల వివరాలను సేకరించాడు. ఆ ఖాతాదారుల వివరాలు ఆధార్, పాన్, ఫోటో సంతకం వివరాలను సేకరించి, రేఖ ప్రింట్ ఇన్ఫో సైట్ ద్వారా నకిలీ ఆధార్, పాన్ కార్డులను తయారు చేశారు. బ్యాంక్ ఉద్యోగుల లాగిన్ లతో బ్యాంకు కంప్యూటర్ లోకి లాగిన్ అయి, ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్ అప్డేట్ చేశారు. ఖాతాదారుడి పిర్యాదుతో మోసం వెలుగులోకి :హైదరాబాద్ కోటి ఎస్ బి ఐ బ్రాంచ్‌లో పల్లటి నరేందర్ అనే వ్యక్తి కి చెందిన ఖాతా కు కేవైసి అప్డేట్ అయినట్లు ఇమెయిల్ ద్వారా అలర్ట్ మెసేజ్ వెళ్లింది. దీంతో నరేందర్ వెంటనే బ్యాంక్ ను సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. నరేందర్ పిర్యాదు తో విచారణ చేపట్టిన బ్యాంకు అదికారుల కు దేవరకొండ బ్రాంచి లో కేవైసి అప్డేట్ చేసినట్లు గుర్తించారు. అక్కడ మేనేజర్ ఇచ్చిన సమాచారం తో బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవపూడితమ శాఖలో రూ.2,65,55,268 నకిలీ లావాదేవీలు జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస రావు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, సిఐ పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక శాస్త్రీయ ఆధారాలను సేకరించి, వివిధ ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,42,10,000 నగదు, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. విచారణలో అక్రమంగా సంపాదించిన మొత్తాన్ని లెండల చక్రపాణి, పుట్ట వెంకట రామాంజనేయులు కి 45 శాతం, సహాయం చేసిన కేతావత్ రాంలాల్ , మారేపల్లి శివ లకు 10 శాతం వాటాలుగా పంచుకునే వారని చెప్పారు. నిందితులను అరెస్టు చేయటములో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ రాజు, కానిస్టేబుల్స్ యల్ . వీరబాబు, ఫయాజ్, చాంద్ పాషా,వి. సింహాద్రి, సోమ్లా లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కబ్జాకి గురవుతున్న ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి

అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.





**దేవరకొండ, ఏప్రిల్ 21,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657 గల ప్రభుత్వ భూమి లో అక్రమంగా ఇంటి నిర్మాణాలు, ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ స్వాధీనం చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి కి అదేవిధంగా దేవరకొండ ఎమ్మార్వో సూపరెంట్ రేణుక కు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657లో డిండి హైవే రోడ్ ఎల్ఐసి ఆఫీస్ వెనుక భాగాన బంజారా కాలనీ తూర్పు భాగాన కొంతమంది అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ గృహ నిర్మాణాలు,ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తూ రాళ్లతో హద్దులు నిర్మాణం చేసుకొని ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారని దీనివలన ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ అవసరాలకు భవిష్యత్తులో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంటుందని అన్నారు. అక్రమంగా ప్రభుత్వ భూమిలో ఇండ్ల నిర్మాణం చేయడం వల్ల భూదోపిడి జరుగుతుందని ప్రజా ప్రయోజనాల దృశ్య ఇట్టి భూమిని స్వాధీన పరుచుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకుంటే భాగుంటుందని అభిప్రాయం వ్యక్తపరిచారు. అట్టి భూమిని పరిశీలించి సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిని కాపాడాలని విన్నవం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, భీమగోల శివ గౌడ్ , పెరికేటి శ్రీనివాస్ చారి, డాక్టర్ భాషా చౌహన్ ,నటవ సుధాకర్, పున్న బిక్షమయ్య, గడ్డం బిక్షమయ్య, గణేష్ ,హరి ,చెరుకు అంజి గౌడ్, అనిల్ గౌడ్, సంజీవ యాదవ్, యాదయ్య చారి, అంకం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో పాడి గేద మృతి



తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 21,ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయగూడెం గ్రామంలో నెమలి సుమతి పాడి గేదె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందింది. పాడి గేద విలువ సుమారు 70000/ వేల రూపాయలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. విద్యుత్ అధికారులు స్పందించి సహాయం చేయాలని ఆమె కోరింది.

## మద్యం మత్తులో డీసీఎం డ్రైవర్ హంగామా..

వాహనం బోల్తా



**అడ్డగూడూరు, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త):** అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు సమీపంలో మద్యం మత్తులో వాహనం నడిపిన డీసీఎం డ్రైవర్ కారణంగా ప్రమాదకర ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మద్యం సేవించిన డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ రోడ్డుపై వెళ్తున్న వాహనదారుల్లో భయాందోళనకు గురిచేశాడు. ఏపీ 28 టిడి 5818 నెంబర్ గల డీసీఎం తిరుమలగిరి నుండి వలిగొండ వైపుకు వస్తూ మార్గమధ్యంలో రెండు మూడు చోట్ల ఎదురైన వాహనాలను స్వల్పంగా ఢీకొడుతూ వేగంగా దూసుకెళ్లిన డ్రైవర్, చివరికి చిర్రగూడూరు సమీపంలో వాహనంపై నియంత్రణ కోల్పోయి బోల్తా పడ్డాడు. ఈ ఘటనలో ఎదురుగా వస్తున్న మరో వాహనానికి తృటిలో ప్రమాదం తప్పింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బోల్తాపడిన వాహనం నుంచి డ్రైవర్‌ను బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికి డ్రైవర్ మద్యం మత్తులోనే నిద్రలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. 108 లో డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

తెవ్యకాస జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు



**నకిరేకల్, ప్రభాతవార్త, ఏప్రిల్ 21** ఉపాధి హామీ కూలీల శ్రమను దోపిడీకి గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి వెంటనే మారాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాస) జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. నకిరేకల్ మండలంలోని తాటికల్లు, వల్లభాపురం, పాలెం, నడిగూడెం, చందంపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని సంఘం నాయకులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం ప్రస్తుతం ప్రమాదంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కూలీలకు ఉపాధి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగం పెరగడంతో కూలీలకు పనులు తగ్గిపోయాయని, అలాంటి సమయంలో ఉపాధి హామీ పథకం వారికి జీవనాధారంగా మారిందన్నారు. కానీ చట్టం ప్రకారం వారం వారం వేతనాలు చెల్లించాల్సి ఉండగా, గత నాలుగు నెలలుగా కూలీలకు వేతనాలు అందకపోవడం దురదృష్టకరమని తెలిపారు. వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో భూమి గట్టిగా ఉండటం వల్ల కూలీలకు గిట్టుబాటు కావడం లేదని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకుని రోజుకు కనీస వేతనం రూ. 800గా నిర్ణయించాలని కోరారు. గతంలో కూలీల సంక్షేమం కోసం పని ప్రదేశాల్లో నీడ కోసం టెంట్లు, త్రాగునీరు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, అలాగే మూడు కిలోమీటర్లకు పైగా దూరంలో పనులు ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, వాటిని అమలు చేయడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అమలు చేయని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. కొత్త మార్పుల పేరుతో కూలీలకు లభించే పలు సౌకర్యాలను తొలగించారని ఆరోపించారు. ఉపాధి కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తూ, వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే, పనిలో ప్రమాదవశాత్తూ మరణించిన కూలీలకు రూ. 20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేసి, పనికి వచ్చిన ప్రతి కూలీకి హాజరు నమోదు చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కార్యదర్శి సాగుంట్ల నరసింహ, జిల్లా నాయకులు బండమీది ఎల్లయ్య, చలకాని రజిత, నోముల రామలింగయ్య, దారా పద్మ, బొబ్బిలి గోవర్ధన్, మాదా నరేందర్, జనగోని జానమ్మ, గోపి శ్రీనయ్య, రాచకొండ లక్ష్మీపతి, భూపతి అంజయ్య, దామెర్ల వెంకన్న, మాదం రాజేష్, మైదాను యాదయ్య, అబ్బగోని సైదులు, దామెర్ల ధనమ్మ, రాచకొండ సైదమ్మ, మాదా సైదమ్మ, మాదం ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటది

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



**నల్గొండ. ప్రభాతవార్త. ఏప్రిల్ 21** మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్, జి. వాసుదేవులు,సి హెచ్ సాంబశివారెడ్డి, ఖాజా అహ్మద్ ఫహీముద్దీన్, దాస్, కే. దైవాదీనం,వై. చంద్రశేఖర్ రెడ్డి, కె. బజరంగ్ ప్రసాద్,ఎన్. బాలరాజు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు. నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ఉన్నారు

# కొర్రతండాలో పోషణ పక్షం కార్యక్రమం

ముఖ్య అతిథులుగా సర్పంచ్ కొర్ర రాంసింగ్,

ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి.

దేవరకొండ, ఏప్రిల్ 21,ప్రభాత వార్త : మంగళవారం దేవరకొండ మండలం మైనంపల్లి కొర్రతండా లో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్యఅతిథిలుగా స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి హాజరై బాలింతలు, గర్భిణీ మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహారం గురించి వివరించారు. అదేవిధంగా బాల్యవివాహాలను అరికట్టేల చూడాలని కోరారు. మిషన్ వాత్సల్య కింద తల్లి తండ్రులు లేనివారిని గుర్తించి వారిని ఈ పథకంలో చేర్పిస్తే నెలకు నాలుగు వేల రూపాయలు ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డీపీయేఆ సభ్యులు జెల్లా అంజలి,వార్డు సభ్యులు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ సభ్యత్వానికి రాజీనామా

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 21



నార్కెట్ పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్ ) పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బందారపు మహేందర్ తమ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బందారపు మహేందర్ మాట్లాడుతూ, పార్టీ లో కొనసాగుతున్న పరిస్థితులు, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేసినట్లు పేర్కొన్నారు. తమపై విశ్వాసం ఉంచిన నాయకత్వానికి, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

# మిషన్ భగీరథ పథకంలో అవినీతి పై విచారణ చేయాలి



**మునగాల ,ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

మిషన్ భగీరథ పథకంలో మండల వ్యాప్తంగా చోటు చేసుకున్న అవినీతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నందలల్ పవార్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ మంచినీటిని అందించేం ఉద్దేశంతో గత ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలో అవినీతి, అక్రమాలు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు కుమ్మక్కై అక్రమాల పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరాకు సంబంధించిన నిర్మాణం ఆయా గ్రామాల్లో అసంతృప్తిగా మిగిలిపోయాయని వేసవికాలం లో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించడంలో అధికారులు వైఫల్యం చెందారని తెలిపారు. ఈ పథకంలో సుమారు కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందన్నారు. ఇంటింటికి నీటి సరఫరాకు గ్రామాల లో నూతనంగా పైపు లైన్లను వేసినప్పటికీ అట్టి పైపులైన్లను మాత్రం గ్రామాలలో గతంలో నిర్మించిన పాత ఓవర్ హెడ్ ట్యాంకులపైపు లైన్లకే లింక్ చేశారన్నారు. పలు గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లను వేయకుండానే వేసినట్లు బిల్లులు కూడా తీసేసుకున్నారని తద్వారా కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగినట్లు సైతం ఆరోపణలు వచ్చాయన్నారు. సదరు అక్రమాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై త్వరలోనే తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, సిపిఎం మండల కమిటీ సభ్యులు దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా డబ్బుల చెల్లింపులో ఇబ్బందులు..

**ఆలేరు, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త):**

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6,000 అందిస్తున్నప్పటికీ, బ్యాంకుల్లో డబ్బుల ఉపసంహరణలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రైతు భరోసా నిధులు పొందేందుకు వచ్చిన రైతులకు క్రాప్ లోన్లు, ఎల్టీ లోన్లు వంటి పెండింగ్ వ్యవహారాలను చూపిస్తూ బ్యాంకు సిబ్బంది ,డబ్బులు ఇవ్వకుండా నిలిపివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న సహాయం రైతులకు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించనట్లుగా పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి అడ్డంకులు లేకుండా రైతులకు రైతు భరోసా డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అకౌంటును బ్లాక్



బహదూర్ పెటలో నాకు రెండు ఎకరాలు లో వ్యవసాయ భూమి సాగు చేస్తున్నం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రెండు ఎకరాలకు 12000/ నిన్న గ్రామీణ వికాస్ బ్యాంకులో జమ చేశారు. నాకు ఫోన్ పే ఉన్న లావా దేవి లు జరగకుండా బ్యాంకు అధికారులు అకౌంటును బ్లాక్ చేశారని రైతు సంగి మైసయ్య ఆవేదన వ్యక్తం చేశారు



# ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**నడిగూడెం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

:విద్యార్థుల ఆరోగ్యం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక గురుకుల పాఠశాల హాస్టల్లో, ఎస్సీ బాలుర హాస్టల్లో దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్లో ఉండే విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పాఠశాల, హాస్టల్ పరిసరాలను దోమల మందు పిచికారి చేయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాల్లో పారిశుధ్య పనులలో సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, పల్లె దావకాన డాక్టర్ హరినాథ్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం.సేకరణ లక్ష్యం



**.. కోదాడ,ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేశామని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని, రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసె లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి..

**నాంపల్లి,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

నాంపల్లిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంగళవారం స్థానిక నాయకులు,సర్పంచులు కలసి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రంను అందజేశారు. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు,తెలంగాణ ఆదర్శ పాఠశాల,కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల మూడు కళాశాలు ఉన్నప్పటికీ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు.ప్రతి సంవత్సరం 350మంది వరకు దేవరకొండ,మాల్,నల్గొండ,హైదరాబాద్ దూర ప్రాంతాలకు పై చదువుల కొరకు వెళ్తున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు.విద్యార్థినిలను పై చదువుల కొరకు బయటికి పంపడానికి తల్లిదండ్రులు సుముఖంగా లేకపోవడంతో ఇంటర్ పూర్తి కాగానే వివాహాలను చేస్తున్నారని వారు ఆందోళన చెందారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి,రఘుపతిరెడ్డి, డైరెక్టర్ కంచిపెట్టే వెంకటయ్య,గుడ్లకొండ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ




## జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 273 వ ర్యాంకు సాధించిన కౌశిక్

**చిలుకూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గం, చిలుకూరు మండల కేంద్రానికి చెందిన విద్యార్థి దొడ్డ కౌశిక్ జేఈఈ మెయిన్స్ లో 99. 98 మార్పులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 273 వ ర్యాంకును కైవాసం చేసుకున్నారు, ఉపాధ్యాయులైన కరుణాకర్, సుకన్య దంపతుల కుమారుడైన కౌశిక్ ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిభను కనబరిచిన కౌశిక్ ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## రామాపురంలో బడిబాట

**నడిగూడెం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ చేపట్టారు. బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో చేరాలని కోరారు. తల్లి దండ్రు లను కలిసి తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని విన్నవించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రావు, ఉపాధ్యాయులు సుధాకర్, వీరబ్రహ్మం, శ్రీనివాసరావు, ముదిగొండ శ్రీనివాసరావు, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**నడిగూడెం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శెట్టి రజిని ని మంగళవారం ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు సంబంధించి వివిధ అంశాలలో ముందుండి విజయవంతంగా పూర్తి చేస్తున్న నేపద్యంలో ఆమెను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడంతో లెక్చరర్లు, ఉపాధ్యాయులను అభినందించారు. అందరి సహకారంతో నూరు శాతం ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. గురుకుల బాలికలు టాపర్స్ గా నిలవడం అభినందనీయం అన్నారు. రజిని గతంలో సావిత్రిబాయి పూలే అవార్డును కూడా అందుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రజనీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సన్మాన గ్రహీత రజనీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించిన ఫలితంగానే తనకు గుర్తింపు లభించింది అన్నారు. ఇకముందు కూడా ఇదే విధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాప్ లో మార్కుల నమోదు

**నడిగూడెం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఈనెల 18న ఎస్ ఏ 2 పరీక్షలు ముగిశాయి. పరీక్షల ఫలితాల మార్కులను వెబ్సైట్లో నమోదు చేస్తున్నారు. ఆన్లైన్ ప్రగతి పత్రాలు అందజేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఎఫ్ ఎ 1,2,3,4 పరీక్షల మార్కులతోపాటు ఎస్ ఏ 1,2 పరీక్షల్లో వచ్చిన మార్కులను కూడా నమోదు చేస్తున్నారు. ప్రగతి పత్రంలో పరీక్షల పూర్తి వివరాలు, ప్రతిభకు సంబంధించి వివరాలు అందులో ఉంటాయి. ఈనెల 23న పాఠశాలలకు చివరి పని దినం కావడంతో అదే రోజు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులందరికీ ప్రగతి పత్రాలు అందజేయనున్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణలో హిందువులందరూ ఏకం కావాలి

**త్రిపురారం, ఏప్రిల్ 21. ప్రభాతవార్త:.**

సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడానికి కుల,మతాలకతీతంగా హిందువులందరూ ఏకం కావాలని శ్రీ సిద్ధాశ్రమం చేజర్ల మఠం పీఠాధిపతి, రాష్ట్రీయ సాధు పరివార్ అధ్యక్షులు శ్రీశ్రీ శ్రీ శ్రీనివాసా నంద స్వామీజీ మహారాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దదేవు లపల్లి గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనం లో ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నల్గొండ జిల్లా ప్రచారక్ ఋ షి వర్ధన్ తో కలిసి మాట్లాడుతూ హిందూ ధర్మం, దేశ పరిరక్షణ కొరకు ప్రతి కుటుంబం నుండి తమ పిల్లలను ఆర్ఎస్ఎస్ లో చేర్పించాలన్నారు. తమ సంఘ ం హిందూ సమాజాన్ని జాగృతం చేసే దిశలో భాగంగా అందరికంటే ముందుగానే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, లవ్ జిహాద్, జనాభా జిహాద్ దేవాలయాలపై దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతకుముందు గ్రామస్తులు స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మహిళా ధార్మికవేత్త ఉప్పల మోనిక, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, కమిటీఅధ్యక్ష, కార్యదర్శులు దుర్గాప్రసాద్,లోకేష్ శర్మ, కోశాధికారి కోరేపల్లి లోకేష్, అశోక్ రెడ్డి, సైదులు,కళ్యాణ్ నరేష్ తదితరులున్నారు

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

**త్రిపురారం, ఏప్రిల్ 21. ప్రభాతవార్త**

మిర్యాలగూడ 220/ 132/ 33 కెవి ఈ హెచ్ టి ఉపకేంద్రం నందు నిర్వహణ పనులు ఉన్నందున మాటూరు, నీలాయిగూడెం, త్రిపురారం, పెద్ద దేవులపల్లి విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు ఈ నెల 22న ఉదయం 7:30 నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్న ట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పరిధిలోని గ్రామాలతో పాటు రెడ్డి ల్యాబ్స్ కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్న ట్లు తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బంది అధికారులకు సహకరించాలన్నారు.

# జనగణన పై మొదటి బ్యాచ్ ముగిసిన శిక్షణ కార్యక్రమం

**పెద్దవూర ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

పెద్దవూర మండలం 20 27 సెన్సెస్ సూపర్వైజర్, ఏ న్యూమరేటర్ల మొదటి బ్యాచ్ ముగింపు శిక్షణ కార్యక్రమంలో చార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ లో ఏ ఒక్క నివాసాన్ని కూడా వదలకుండా ఖచ్చితత్వంతో అన్ని గృహాలకు నెంబర్ ఇవ్వాలన్నారు. అలాగే ఇతర బ్లాకుల పరిధిలోని నివాసాలను ఎట్టి పరిస్థితుల్లో నమోదు చేయవద్దని చేసేటప్పుడు కచ్చితంగా సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. తప్పుడు సమాచారం చేసినచో 1948 సెన్స్ ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. అలాగే శిక్షణకు సంబంధించిన ఫీల్డ్ సందర్శన చేసి నమూనా ఎన్నిమరేషన్ చేయించినారు అనంతరం యాప్ ద్వారా సేకరించిన డేటాను ఏ విధంగా చెక్ చేయాలి ఒకవేళ తప్పులు దొర్లిన ఏ విధంగా సరి చేయాలి అనే అంశాలు తెలియజేశారు. ఈ శిక్షణ అనంతరం మే 11 నుండి వాస్తవ ఇండ్ల గణన ప్రారంభమవుతుందని తెలిపారు. అలాగే రెండవ బ్యాచ్ వారికి ఈ నెల 23



నుండి 25వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణ కు గైర్హాజరు అయినవారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సైదా నాయక్, ఫీల్డ్ ట్రైనర్స్ ఇరుమాది పాపి రెడ్డి, మేదరి దేవేందర్, ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్, సూపర్వైజర్లు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభం

**త్రిపురారం, ఏప్రిల్ 21. ప్రభాతవార్త:.**

మండలంలోని లోక్యాతండా గ్రామంలో స్థానిక సర్పంచ్ నేనావత్ జ్యోతి కాంతారావు మంగళవారం గ్రామ ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయ సహకారంతో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి ఆదేశాలతో గ్రామ ప్రధాన కూడళ్లతో పాటు ఉపాధి హామీ పని ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల తాపానికి ప్రజలకు అందిస్తున్న చలివేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న పశువుల తోట్ల లో శుభ్రం చేసి నీటితో నింపి పశువుల దాహార్తిని తీర్చుతామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారందరి సహకారం భాగస్వామ్యంతో వారికి అవసరమైన సేవలు అందించడమే లక్ష్య ్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేనావత్ అంజి, పంచాయతీ కార్యదర్శి నీలం నాగరాజు, వార్డు సభ్యులు వద్యా రాజు, నాగమ్మ, ధనమ్మ భాస్కర్, గ్రామస్తులు బాలు, లాలు, స్వామి నాయక్, సైదా నాయక్ తదితరులున్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గంలో వెళ్లాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**



విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గంలో వెళ్లాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్లోకా పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాలియా సిఐ సతీష్ రెడ్డి, కీసర సిఐ ఆర్కపల్లి ఆంజనేయులు, ఎక్స్చేంజ్ సీఐ ది మిషన్ ఫౌండర్ కొట్టే ఏడుకొండలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే మంచి అలవాటులను అలవర్చుకోవాలని వారి యొక్క తెలివితేటలను ఇప్పుడు ఉన్నటువంటి శాస్త్ర సంగీత విద్యారంగంలో ప్రతిభను చూపాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల వద్ద ఎలా ప్రవర్తిస్తారో బయట సమాజంలోను అలాగే ప్రవర్తించాలని వారి యొక్క ప్రవర్తన చిన్నప్పటి నుండి ఒకేలాగ ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ వారి యొక్క భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలన్నారు. తమ పిల్లల యొక్క భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఎప్పుడూ గొప్ప వ్యక్తిత్వంతో ఆలోచించాలని వారి యొక్క ఎదుగుదలకు మార్గదర్శం చూపాలని కోరారు. అదేవిధంగా సాగర్ నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా సీబీఎస్సీ తీసుకువచ్చిన శ్లోక పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, యాజమాన్యం వారిని శాలువాలతో సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన పలు సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కుకడాల సంతోష్, గుజ్జురి నవీన్ కుమార్, కుకడాల నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న సొసైటీ అధికారులు

**త్రిపురారం, ఏప్రిల్ 21. ప్రభాతవార్త:.**

ప్రస్తుత వేసంగి సీజన్ లో రైతులకు మద్దతు అందించేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ మీడియా కన్వీనర్ కిలారు సైదయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని బెజ్జికల్లు గ్రామంలో త్రిపురారం పా క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సీఈఓ తన కుటుంబ సభ్యుల్ని ఏజెంట్ గా పెట్టుకొని మిల్లర్లతో కుమ్మక్కై తరుగు పేరుతో 10 కి లోలను తరుగు పేరుతో కోత విధించి రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కనిష్ట తే మతో కలిగి తా లు శాతం లేకుండా కాంటాలు వేసిన ధాన్యాన్ని లారీల్లో తరలించి తరుగు పేరుతో మిల్లర్లతో మాట్లాడుకోమని రైతులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు కేంద్ర నిర్వ హ ణను పరిశీలించి పరుగు దోపిడిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలన్నారు

## ప్రజా సేవలో జనసేన

**నాగార్జున సాగర్,ప్రభాత వార్త ఏప్రిల్ 21**

రాజకీయాలంటే కేవలం విమర్శలే కాదని, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే అసలైన రాజకీయం అని జనసేన నాయకులు ఫణి కృష్ణ నిరూపిస్తున్నారు. మంగళవారం జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే లక్ష ్యంతో,నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కూటమి నేతల సహకారంతో ఆయన వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పోస్టాఫీసు వద్ద పెన్షన్ కోసం గంటల తరబడి వేచి చూసే వృద్ధులు,వికలాంగులు మరియు బస్టాప్‌లలో వేచి ఉండే ప్రయాణికుల సౌకర్యార్థం ఫణి కృష్ణ తన సొంత ఖర్చుతో 20 సిమెంట్ బెంచీలను నిర్మించి ఆయా స్థానాల్లో ఏర్పాటు చేశారు,సేవా దృక్పథంలో తాను ఎవరికీ తీసిపోనని ఆయన ఈ సందర్భంగా చాటిచెప్పారు.ఈ సేవా కార్యక్రమంలో కూటమి పక్షాలైన బీజేపీ, టీడీపీ నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ




సందర్భంగా మాట్లాడుతూ ఫణి కృష్ణ చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రాందాస్, తంగరాజు,మంద విజయ్.టీడీపీ నేతలు టౌన్ అధ్యక్షుడు నాగవర్ధన్,బాత్తుల నాగార్జున.మైనారిటీ సోదరులు,శైలు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను వెలికితీసిన గురుకుల కార్యక్రమాలు

**నాగార్జునసాగర్ ప్రభాతవా ఏప్రిల్ 21**



ప్రజాపాల నప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండో రోజు నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర పాఠశాలలో వివిధ సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, కవితా పఠనం, నృత్య పోటీలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికితీశారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనడం అవసరమని అన్నారు. ఇలాంటి పోటీలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యాలు, సృజనాత్మకతను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించి విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు

## తెరాటిగూడెంలో పిడుగుపాటు

**గుర్రంపోడు, ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

: నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని తేరాటిగూడెం గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగు పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామ శివారులో ఉన్న తాటి చెట్టుపై ఒక్కసారిగా పిడుగు పడటంతో చెట్టుకు మంటలు అంటుకుని భారీగా పొగలు ఎగసిపడ్డాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం, ఆస్తి నష్టం కూడా లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అకాల వర్షాలు, ఉరుములు మెరుప ులతో వాతావరణం మారుతున్న తరుణంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, పిడుగులు పడే సమయంలో చెట్టు కింద నిలబడకుండా, బహిరంగ ప్ర దేశాల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూ చిస్తున్నారు



# గ్రామకంఠం భూకబ్జాకోరులపై అధికారుల కొరడా...

**మర్రిగూడ,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కుదాబక్షపెల్లి సర్పంచ్,ఎంపీడీవో,ఎంపీవో గ్రామ సెక్రెటరీ మర్రిగూడ పోలీసుల సమక్షంలో గ్రామకంఠం భూ కబ్జా కోరులపై మంగళవారం ప్రత్యేక కొరడా విధించారు.మర్రిగూడ మండలం కుదాభక్షపల్లి గ్రామంలో వివో బిల్డింగ్ నిర్మాణం కోసం తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా జరిగిన పూర్వాపరాలు వివరాలు ఇలా ఉన్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామం నడిబొడ్డున ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలనుకున్న ఆశయాలను సంబంధిత స్థానిక అధికారులు భేకాతరు చేస్తున్నారనేది ఇందుకు నిదర్శనం. ఖుదాబక్షపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామకంఠం భూమిపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసిందే.ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా,సంబంధిత అధికారులైన ఎంపీవో విచారణ నిర్వహించి, అక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను తొలగించారు.గ్రామకంఠం భూమి అనేది ప్రభుత్వానికి చెందినది,ఈ భూమిని వ్యక్తిగతంగా



కొనడం లేదా అమ్మడం చట్టవిరుద్ధం అయినప్పటికీ, బొంత మల్లేష్,వరికుప్పల సత్తయ్య కుటుంబ సభ్యులు ఈ భూమిని తాము కొనుగోలు చేశామని చెప్పుతూ,ప్రస్తుతం గ్రామపంచాయతీ చేపట్టిన అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారు.సంబంధిత వ్యక్తులను వారివద్ద ఉన్న పత్రాలు చూపించాలని పలుమార్లు కోరినా,ఇప్పటివరకు ఎలాంటి ధృవీకరణ పత్రాలు సమర్పించలేదు.గ్రామ అభివృద్ధి దృష్ట్యా,ఈ స్థలంలో మహిళాసంఘం భవనం నిర్మాణ పనులు చేపట్టనుండగా,మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోనిఖుదాబక్షపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామకంఠం భూమిపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా కబ్జాచేయడానికి ప్రయత్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా,సంబంధిత అధికారులైన ఎంపీవో రవికుమార్ విచారణ నిర్వహించి,అక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను



తొలగించారు.ఈ భూమి ప్రభుత్వానికి చెందినది.కాగా బొంత మల్లేష్,వరికుప్పల సత్తయ్య కుటుంబ సభ్యులు ఈ భూమి తమదని గ్రామపంచాయతీ చేపట్టిన అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించడం తగదని,గ్రామ ప్రజల ప్రయోజనాలకోసం చేపట్టిన ఈ పనులను అడ్డుకోవడం సరికాదన్నారు.గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.సంబంధిత వ్యక్తులు వెంటనే తమ వద్ద చట్టబద్ధ పత్రాలు ఉంటే అధికారులకు సమర్పించాలని,లేని పక్షంలో గ్రామపంచాయతీ ప్రభుత్వ అధికారులు తమవిధుల్లో భాగంగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామ ప్రజలందరూ సహకరించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నారు.

# హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ

**కొండమల్లేపల్లి,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణంలో ఈనెల 26న ఆదివారం సాగర్ రోడ్‌లోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు అన్నారు.హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శ్రీ సీతారామచంద్రమోళీశ్వర ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి,కొండమల్లేపల్లి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హిందూ పెద్దలు మాట్లాడుతూ హిందువుల ఐక్యతను చాటే అందుకు ఈనెల 26న మార్కెట్ యార్డులో నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమంలో ప్రతి కుటుంబం నుండి పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీలకతీతంగా పలువురు హిందూ నాయకులు హాజరయ్యారు.ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశోక తీర్థ స్వామి పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి,కార్యదర్శి నీల లక్ష్మయ్య,గజ్జల చిత్తరంజన్ రెడ్డి,నాగిరెడ్డి రవీందర్ రెడ్డి,కొండమల్లేపల్లి హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగ సాంబశివ గౌడ్,అధ్యక్షులు ఏరుకొండ రాము,ప్రధాన



కార్యదర్శి దాచేపల్లి నరేందర్,కోశాధికారి గుమ్మడవెల్లి జనార్దన్,వింజమూరి చంద్రమోళి, ఆంజనేయులు,నూతనగంటి ఈశ్వర్,గంట శ్రీనివాస్,బోడిగ శంకర్‌గౌడ్, సముద్రాల సంతోష్,మిర్యాల పవన్,మిరియాల శ్రీనివాస్,తెరాటిపల్లి విట్టల్,రావుల సత్యనారాయణ, భూతరాజు భరత్,లచ్చి రామ్‌నాయక్, నాగార్జునరెడ్డి,ముత్యం,అంజన్ కుమార్,సంపెంగ మురళి,బండారు జయశ్రీ,గుమ్మడపల్లి గీత,గాజుల వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

**చింతపల్లి,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

్డిగర్భిణీలు,బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి సూచించారు.మంగళవారం మండల పరిధిలోని తీదేడు అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ అవగాహన కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ పోషణ లోపాలవల్ల చిన్నపిల్లలకు రక్త హీనత,బరువు తగ్గుట,ఎదుగుదలలో లోపం



వంటి సమస్యలకి గురి అవుతున్నారని అన్నారు.పిల్లలకు సరైన పోషక పదార్థాలు అందించాలన్నారు.గర్భిణి స్త్రీలు ఐరన్,కాల్షియం మాత్రలు తీసుకోవాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరు పోషకాహారం పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.గర్భిణీలు,బాలింతలు, 3నుంచి 6ఏండ్ల లోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణమాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయాలు, పండ్లు,పప్పుదాన్యాలు,గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి ౖ,అంగన్వాడి టీచర్లు మర్రు వెంకటమ్మ,జూలురి స్వప్న,రావు లక్ష్మి ౖ,జెల్ల కవిత,పిల్లల తల్లిదండ్రులు

# పిఆర్ రోడ్లు భవనాల అభివృద్ధిపై సమీక్ష

**మునుగోడు,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న161 గ్రామపంచా యతీలలో నిర్మించే గ్రామపంచా యతీ,అంగన్వాడి భవనాలు,ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల స్థితి,ఇతర నూతన భవనా లు నిర్మాణాలు,నిర్మాణంలో ఉన్న భవనాల ప్రగతి, మంజూరైన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం పిఆర్ అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి సమీక్ష నిర్వహించారు. పంచాయతీల భవనాలను ఆయాజనాభాలను బట్టి గ్రేడ్లుగా విభజించి అంచనాలు రూపొందించాలన్నారు. ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో ఉండే భవనాలను క్యాంపు కార్యాలయం మాదిరిగా ఉండేలా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ భవనాలు గ్రామ మధ్యలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదేశాలను ఎంపికచేసి,ఆ తర్వాతే నిర్మాణాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో మంజూరైన 58 పంచాయతీరాజ్‌శాఖ రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వామ్యం చేస్తూ ప్రమాదపు మూలమలుపులు లేకుండా నాణ్యతగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదని,నిర్మాణాలు నాణ్యత చూసే బాధ్యత అధికారులదని అన్నారు.వీలైనంత తొందరగా అన్ని పనులకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ పంచాయతీ రాజ్‌శాఖ ఈఈ గిరిధర్,డిఇ భాలుచందర్, డిఈ నాగేశ్వరరావు,ఏఈలు పాల్గొన్నారు.




# కమ్మగూడలో ఉచిత వైద్య శిబిరం



**మర్రిగూడ,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామం లో యశోద హాస్పిటల్ మలక్‌పేటవారి చేత ఉచిత ఆరోగ్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు.గ్రామ పరిధిలోని భీమ్లా తండా, భోజ్యా తండాకు చెందిన రోగులను పరిశీలించి మందులను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది,కమ్మగూడ గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మణ్ నాయక్,ఉపసర్పంచ్ కొయ్య మెల్కి,,మాజీ సర్పంచ్ లూర్దయ్య,వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**చండూరు,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్‌కి చెందిన మహమ్మద్ నజీర్ కుమార్తె అయానా ఆరోగ్యం బాగాలేదని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుద్వారా తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2,50వేల రూపాయల ఎల్‌ఓసిని మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ కొన్ని లక్షల మందికి

ప్రాణాలు కాపాడుతుందని,పేద ప్రజలకు ఇది ఒక వరంలాంటిదని అన్నారు.ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఖలీల్,కల్లెట్ల చంద్రకళ మారయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతరాజు మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**చండూరు రూరల్,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చండూరు మండలంలో గల గుండ్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ నాయకులు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ కాసాల జనార్దన్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు.కాంగ్రెస్‌పార్టీలో బిఆర్ఎస్ నాయకులు దామెర రవి,తిరుమణి జంగయ్య,ముక్కాముల జై కిషన్, బుషిపాక పెద్ద అంజయ్య,భూతరాజు సీతారాములు చేరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాసాల పాండురంగారెడ్డి, నరేందర్,నరేష్,శివ,యాదయ్య,అంజి,శేఖర్,బిక్షమయ్య,శ్రీను,కృష్ణయ్య,వెంకన్న,శ్రీను, రంగారెడ్డి,ధర్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రగతి పత్రాలు సిద్ధం

### విద్యాశాఖ చర్యలు వేగవంతం..

### 23న తల్లిదండ్రులతో సమావేశానికి ఏర్పాట్లు

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ఈ విద్యా సంవత్సరం ముగియడంతో విద్యార్థుల మూల్యాంకన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు సంగ్రహణాత్మక (శీతి2) పరీక్షలు గురువారం పూర్తికాగా, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ నెల 18తో పరీక్షలు ముగిశాయి. పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియను విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రగతి పత్రాలను అందజేయడానికి కసరత్తు చేస్తున్నారు.

### తుది దశకు చేరిన ఫలితాల నమోదు ..

ఇప్పటివరకు నిర్వహించిన నిర్మాణాత్మక (ఎఫ్ఏ1, 2, 3, 4 ), సంగ్రహణాత్మక (ఎస్ఏ 1, శీతి2) మూల్యాంకన ఫలితాలను స్కూల్ ఎద్యూలో అప్‌లోడ్ చేస్తున్నారు. పాఠశాల సముదాయాల్లో పనిచేసే సీఆర్పీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారంతో సమ్మేటివ్ 2 పరీక్షలు పూర్తైన వెంటనే పేపర్లు దిద్దించి ఫలితాలను నమోదు చేస్తున్నారు. ఈ ప్రగతి పత్రంలో విద్యార్థి వ్యక్తిగత వివరాలు, పాఠశాల వివరాలు, విద్యార్థి ప్రతిభ, సబ్జెక్టుల వారీ మార్కులు వంటి పూర్తి సమాచారం పొందుపరచబడుతుంది. ఫలితాలను తప్పనిసరిగా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని విద్యాశాఖ స్పష్టం చేసింది.

### ఈనెల 23న పీటీఏ సమావేశం..

ఆన్‌లైన్‌లో ఫలితాలు నమోదు చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా ప్రోగ్రెస్ రిపోర్టులు జనరేట్ అవుతాయి. వీటిని డౌన్‌లోడ్ చేసి, ఈ నెల 23న పీటీఏ (ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో) ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి ప్రగతి పత్రాలు అందించాలి.

### చిట్యాల మండలంలో ఇలా..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు : 11 ప్రాథమికోన్నత పాఠశాలలు : 06 ప్రాథమిక పాఠశాలలు : 20 మొత్తం విద్యార్థుల సంఖ్య : 2287

### డిజిటల్ ప్రగతి పత్రాలతో పారదర్శకత పెరుగుతుంది

**పానుగోత్ సైదానాయక్, ఎంఈవో చిట్యాల**


పానుగోత్ సైదానాయక్
ఎంఈవో, చిట్యాల

ప్రస్తుత విద్యా విధానంలో డిజిటల్ ప్రగతి పత్రాలు చాలా అవసరమైనవి. విద్యార్థుల మూల్యాంకనాన్ని పారదర్శకంగా, సమగ్రంగా తల్లిదండ్రులకు అందించేందుకు ఆన్‌లైన్ విధానం ఉపయోగ పడుతుంది. అన్ని పాఠశాలలు సమయానికి ఎఫ్ఏ, ఎస్ఏ ఫలితాలను స్కూల్ ఎద్యుకేషన్లో అప్‌లోడ్ చేయాలి. సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేసి ఎటువంటి లోపాలు లేకుండా డేటాను నమోదు చేయాలి. ఈ నెల 23న నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో ప్రతి విద్యార్థి ప్రగతి పత్రాన్ని అందజేసి, వారి అభ్యాస స్థాయిపై స్పష్టమైన అవగాహన కల్పించాలి. కొత్తగా తీసుకొచ్చిన సమగ్ర ప్రగతి పత్రం విధానం విద్యార్థి సంపూర్ణ అభివృద్ధిని ప్రతిబింబించేలా ఉంటుంది. అన్ని పాఠశాలలు దీనిని సక్రమంగా అమలు చేయాలని సూచిస్తున్నాం.

# బీఆర్ఎస్ పాలనలో స్కీమ్‌లు కాదు...స్కాంలే ఎక్కువ

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త, ఏప్రిల్ 21** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల పేరుతో అవినీతి, స్కాంలే ఎక్కువగా జరిగాయని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్ లోని కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) మీడియా కేంద్రం వద్ద మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగిత్యాల సభలో మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగంలో విషయం కంటే ఉత్తమాటలే ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యా నించారు. కేసీఆర్ తనకు తాను ప్రాధాన్యత ఆపాదించుకుంటున్నారని, తమ ముఖ్యమంత్రికి ఆయనపై ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ కవి అలిశెట్టి ప్రభాకర్ దొరల గడీలను బద్దలు కొట్టాలని కవిత్వం రాశారని గుర్తుచేస్తూ, ఆయన చరిత్ర భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటమని కానీ బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో అనేకమంది నాయకులను అవమానించి బయటకు పంపిన ఘటనలు ఉన్నాయని, ముఖ్యంగా ఈటెల రాజేందర్, విజయశాంతి, నాగం జనార్ధన్ రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి వంటి నేతలను గౌరవించలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని అధికారంలో ఉన్నప్పుడు గౌరవించలేకపోయారని, మాజీ మంత్రి టి. రాజయ్యను అవమానకరంగా పదవి నుంచి తొలగించడం దానికి ఉదాహరణ అని అన్నారు. గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, లిక్కర్, దళిత బంధు వంటి పథకాలలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత ఎన్నికలలో వరుస ఓటముల నేపథ్యంలో బీఆర్ఎస్‌పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని అన్నారు. మూసీ నది ప్రక్షాళన ద్వారా నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే అనవసర విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు.

# కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపించాలని ధర్నా

**కట్టంగూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త,** కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలించాలని కోరుతూ మండలంలోని తొట్లవారిగూడెం, అక్కలాయి గూడెం గ్రామాల రైతులు మంగళవారం మండలంలోని చెరువు అన్నారం రైస్ మిల్ వద్ద లోడింగ్ తో వచ్చిన లారీల ముందు ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు కాంటా అయి వారం రోజులు గడుస్తున్న లారీ కొరతతో ధాన్యాన్ని మిల్లుకు తరలించ లేదని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలలో లారీల కొరతని నివారించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రైతులు జాల రమేష్, తొట్ల యాదయ్య, తోట్ల మల్లయ్య, గుండగోని శ్రీశైలం, గంగయ్య, మల్లయ్య తదితరులున్నారు.



# చిరుమర్తికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 21**

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదినం సందర్భంగా పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో చిరుమర్తిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సరాబు శ్రీనివాసులు, బూరుగు సంతోష్, నల్లగొండ శ్రీనివాసులు, దోసపాటి రఘు, దాచేపల్లి రవీందర్, నల్లగొండ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



# బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**



బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 1లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బేటి బచావో-బేటి పడావో కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అత్యంత అవసరమని తెలిపారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, కిశోర బాలికల వివాహ వయస్సు 18ఏళ్ల నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని, మైనర్లకు వివాహాలు జరిపితే, ఎవరైన బలవంతం పెట్టిన 1098కి కాల్ చేసి సమస్యలు చెబితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, స్వయం రక్షణకు సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. అంతకుముందు బాల్య వివాహాల నిర్మూలనపై బాలబాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నాగయ్య, కృష్ణమూర్తి, అంగన్వాడి టీచర్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో తల్లీబిడ్డల ఆరోగ్యం

### సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** పోషకాహారం తీసుకుంటేనే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య అన్నారు. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డతోపాటు తల్లీ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పోషకాహార లోపం, రక్తహీనత బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఐసీడీఎస్ ఏసీడీపీవో వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలు మొబైల్ వినియోగం తగ్గించాలని, అది వారి మేధాశక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని సూచించారు. పిల్లలకు ఇంట్లో తయారు చేసిన ఆహారం ఇవ్వాలని, జంక్ ఫుడ్‌ను పూర్తిగా తగ్గించాలని తెలిపారు. అలాగే రక్తహీనత నివారణకు ఆకుకూరలు, బెల్లం, పప్పులు, రాగులు, పాలు, గుడ్లు వంటి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు భాగ్యమ్మ, ఎం. రజిత, ఆశాకార్యకర్త సుజాత, ఏపీపీ చైర్పర్సన్, తల్లులు, గర్భిణీ, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యకు కొత్త ఆశాకిరణం...జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి...

ఉపాధ్యాయుల సమర్థ నాయకత్వంతో అభివృద్ధి ...
ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడి ...
గ్రామీణ విద్య అభివృద్ధికి ప్రతి ఒక్కరి బాధ్యత ...
హెడ్మాస్టర్ పద్మా చారి







**చింతపల్లి ఏప్రిల్ 2ప్రభాత వార్త :** గ్రామీణ ప్రాంత విద్యలో ఎలా మార్పు తీసుకురావచ్చో, ఎలా సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చో చూపిస్తూ మండల పరిధిలోని కుర్మపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ (జెడ్పీహెచ్ఎస్) అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది. నాణ్యమైన విద్య ,అత్యాధునిక సదుపాయాలు, ఉపాధ్యాయుల సమర్పణ మరియు గ్రామ ప్రజల సహకారంతో ఈ పాఠశాల గ్రామీణ విద్యా వ్యవస్థకు కొత్త అర్థం ఇస్తోంది.ప్రధానోపాధ్యాయులు పద్మాచారి సమర్థ నాయకత్వంలో ఈపాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అద్భుతమైన ప్రగతిని సాధిస్తోంది. అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు, డిజిటల్ తరగతులు,స్మార్ట్ క్లాస్‌లు, ప్రాజెక్టర్ ఆధారిత బోధన ద్వారా విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంచుతున్నారు.చదువుతో పాటు క్రీడలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులను సర్వతో ముఖంగా తీర్చిదిద్దుతున్నారు.పదవ తరగతి ఫలితాలు గర్వకారణం... గత సంవత్సరం పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించడం, నలుగురు విద్యార్థులు 500 మార్కులు దాటడం ఈ పాఠశాల స్థాయిని చాటిచెబుతుంది. ఇన్స్పైర్ మానక్ కార్యక్రమంలో విద్యార్థులు రూపొం దించిన ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం మరో గొప్ప విజయం.అదే సమయంలో క్రీడల్లో కూడా సత్తా చాటుతున్నారు. పాఠశాలలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థులు క్రీడలు, కంప్యూటర్, డ్రాయింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు మెరుగు పరచు కుంటున్నారు. ఫలితంగా, కబడ్డీలో మొదటిసారిగా రాష్ట్ర స్థాయి వేదికపైకి ఎదగడం ఈ పాఠశాల విద్యార్థుల గొప్ప విజయం.మౌలిక సదుపాయాలు అద్భుతం.... విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం,న్యూట్రిషన్ గార్డెన్,ఫేస్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ, రుచికరమైన మధ్యాహ్న భోజనం,రాగి జావ,ఉచిత యూని ఫామ్‌లు, నోట్‌బుక్స్ ఇవన్నీ విద్యార్థులకు ఆరోగ్యకరమైన, ప్రోత్సాహకరమైన



వాతా వరణాన్ని కల్పిస్తున్నాయి.గత విద్యా సంవత్సరంలో రాష్ట్ర పాఠశాల విద్యా డైరెక్టర్ నరసింహ రెడ్డి స్వయంగా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల బోధనా విధానాలు మరియు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ప్రశం సించడం ఈ పాఠశాలకు దక్కిన మరో గౌరవం. ...గ్రామ ప్రజల సహకారం కీలకం... గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధుల పూర్తి సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైంది.గత సంవత్సరం 30 కొత్త విద్యార్థుల చేరికతో మరింత బలం పొందిన ఈ పాఠశాల ఈ సంవత్సరం మరింత విద్యార్థులను చేర్చు కోవాలని లక్ష్యంగా పని చేస్తోంది పాఠశాల యాజమాన్యం.ఈ కథనం ప్రతి గ్రామానికి కూడా స్ఫూర్తి కావాలని జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి నిరూపిస్తోంది. సరైన నాయకత్వం, ఉపాధ్యాయుల సమర్పణ, గ్రామ ప్రజల సహకారం ఉంటే ఏ గ్రామీణ పాఠశాలైనా ఉత్తమ స్థాయికి ఎదగవచ్చు.ఇలాంటి మంచి మోడల్‌లను ఇతర గ్రామాలు అనుసరిస్తే మన గ్రామీణ విద్యా వ్యవస్థ పూర్తిగా మారిపోతుంది. అంకిత భావంతో పని చేస్తున్న ఉపాధ్యాయ వర్గం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులందరికీ ప్రధానో పాధ్యాయులు పద్మాచారి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం కేవలం ఉపాధ్యా యులు లేదా ఒక్క గ్రామస్థుల బాధ్యత కాదు, అది ప్రభుత్వం,సమాజం, తలి దండ్రులందరి బాధ్యత. ఒక్క పాఠశాల మెరుగుపడడం కాకుండా, మొత్తం వ్యవస్థ మెరుగుపడితేనే నిజమైన "మా సర్కార్ బడి" అనే విజయం సాధ్యం అవుతుంది. ఈ కథనం మన గ్రామంలోని పాఠశాలల గురించి కూడా ఆలోచించేలా చేయాలని, గ్రామీణ విద్య అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని చెబుతోంది.

# జిల్లాలో విత్తనాల సమగ్ర ప్రణాళికకు శ్రీకారం

### తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ వెల్లడి



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 21, ప్రభాత వార్త:** వానాకాలం వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో విత్తనాల సమగ్ర ప్రణాళికకు శ్రీకారం చుట్టినట్లు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వెల్లడించింది. రైతులకు సమయానికి, నాణ్యతతో కూడిన విత్తనాలు అందిం చడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కార్యాచరణ రూపొందించింది. జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగనుండగా, ఇందుకు దాదాపు 1.25 లక్షల క్వింటాళ్ల విత్తన అవసరం ఉందని అంచనా. ఇందులో భాగంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సుమారు 50 వేల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరి విత్తనాలతో పాటు పెసర, మినుము, కంది వంటి పంటల విత్తనాల సరఫరాకూ చర్యలు చేపట్టింది.నల్గొండ జిల్లాలో విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఆఫీసు మీటింగ్ హాల్ లో జరిగిన సమీక్షా సమావేశంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొని కీలక సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ఉత్పత్తి నుండి ధృవీకరణ వరకు ప్రతి దశలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక ప్రయోగశాలల్లో పరీక్షలు పూర్తి చేసిన విత్తనాలనే మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.వరి సాగుకు అవసరమైన సన్న మరియు దొడ్డు రకాల విత్తనాలను సరిపడా నిల్వలో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న వివిధ రకాల విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేట్ విత్తనాలపై అధికంగా ఆధారపడకుండా రైతులను రక్షించడం అందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అలాగే సహకార సంఘాలు అన్ని రకాల విత్తనాల పంపిణీలో చురుకుదనం ప్రదర్శించాలని సూచించారు. ప్రస్తుతం రాయితీ విత్తనాల పైనే దృష్టి పెట్టడం సరికాదని, రాయితీ లేని విత్తనాలను కూడా రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.వానాకాలానికి అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలను కూడా సమయానికి సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాబోయే కొత్త విత్తన చట్టం ద్వారా కల్తీ విత్తనాలపై నియంత్రణ పెరిగి, నిజాయితీ గల డీలర్లు మరియు రైతులకు రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్, డిసిఓ పత్యా నాయక్, విత్తన అభివృద్ధి సంస్థ మేనేజర్ రాజీవ్, జెడిఏ సంధ్య, రీజనల్ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా రైతు కిసాన్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త



# యాసంగి వరి ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్ష సమావేశం

### యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 21, ప్రభాత వార్త:** నల్లగొండ పట్టణంలోని ఇందిరా భవన్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి యాసంగి వరి ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించాను.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు జరపాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు అవసరమైనన్ని లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.ధాన్యం ఎక్కువగా వచ్చే గ్రామాల్లో అదనపు లారీలను అందుబాటులో ఉంచాలని, రైతులు రోడ్లపై ధాన్యం పోయకుండా అవసరమైతే ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నిర్ణీత సమయంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సుమారు 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 48 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన మిత్రులు



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఏప్రిల్ 21** నల్గొండ నాగార్జున డిగ్రీ కాలేజ్‌కు చెందిన 1975-1978 బి.ఏ. ఈ.పి.పి. బ్యాచ్ పూర్వ విద్యార్థులు దాదాపు 48 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని వనస్థలిపురం ప్రాంతంలోని కినేరా గ్రాండ్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల్లో అపూర్వ ఆనందాన్ని నింపింది. విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ, పాత మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కున్నారు. కాలగమనంలో దూరమైన స్నేహితులు మళ్లీ కలుసుకోవడంతో కార్యక్రమం భావోద్వేగ క్షణాలకు వేదికగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెన్షనర్స్ జేఏసీ తెలంగాణ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ, పాత స్నేహితులు మళ్లీ కలుసుకోవడం జీవితంలో అరుదైన అనుభూతి అని అన్నారు. సమాజంలో అనుబంధాలను బలపరచడంలో ఇలాంటి సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సమ్మేళనంలో వెంకట్ నర్సయ్య, కర్ణం శ్రీకాంత్, పి. వెంకటరెడ్డి, ప్రేమకుమారి, సుశీల, సుధాకర్ రెడ్డి, సత్తయ్య, జనార్ధన్ రెడ్డి, ఎం.ఎ. మస్తాన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న వారు తమ అనుభవాలను పంచుకుంటూ నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ సమావేశాలను కొనసాగించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. కార్యక్రమం సంతోషకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

: రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని వనపర్తి, హన్మాపురం, బసవపురం, హుస్సేనాబాద్, చందుపట్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలోని చందుపట్ల, వీరవెల్లి, గౌస్ నగర్, రామచంద్రపురం, ఎర్రంబెల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు



ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో , మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీ రమణ, వ్యవసాయ అధికారులు, డివిజన్ సివిల్ సప్లై అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,స్థానిక తహసిల్దార్ ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యారంగంలో రాణించాలి

**మోత్కూరు ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత భోజనం, ఉచిత పుస్తకాలు ఉచిత వసతి లాంటి సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గద్దం స్వప్న అన్నారు. ప్రజాపాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ఎస్సీ బాలరవసతి గృహంలో విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్,ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఫోన్లకు దూరంగా ఉండి ఫిజికల్ గేమ్లు ఆడి శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని



పెంచుపొందించుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ హాస్టల్ అభివృద్ధికి మున్సిపాలిటీ సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామని తెలిపారు. పోటీలలో గెలుపొందిన కే బన్నీ, ఎంఅవినాష్, జి ఆదిత్య, లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ హాస్టల్ వార్డెన్ అశోకు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరుకావాలని అడిషనల్ పీడీ,మండల ప్రత్యేక అధికారి, జి సురేష్ కోరారు. మంగళవారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఉదయం 6:30 హాజరై 11 గంటలకు ఇంట్లోకి సురక్షి తంగా చేరుకోవాలని సూచించారు. గ్రామ పంచాయత్



ద్వారా తగిన నీటి సదుపాయం కల్పించాలని సూచించారు ఉపాధి హామీ మెట్టు నరేష్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు యాదగిరి, జాఫర్,మరియు గ్రామ కూలీలు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**



మండలంలోని గూడూరు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల్ని చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి అంగన్వాడీ టీచర్లు లోకదాసు రాధిక, ముస్కె శ్యామల తదితరులు ఉన్నారు.

## గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్టు

**రామన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవా**



మండల కేంద్రంలోని గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్ వెనుక భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న యువకులను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై డి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారులోని కరిగె సత్యనారాయణ ఫంక్షన్ లో గంజాయి సేవిస్తున్న పిల్లి నవీన్, క్రాంతి కుమార్, సూరారం ప్రసాద్, మేడి లోకేష్ లు అక్రమంగా గంజాయి సేవిస్తుండడమే కాకుండా వద్ద ఉన్న 120 గ్రాముల గంజాయి తో పాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని చేసుకొని దర్యాప్తు ఎస్సై తెలిపారు.

## స్వయం ఉపాధి వైపు మహిళలు అడుగులు వేయాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టి. నాగిరెడ్డి**



**యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలపై ఆసక్తి పెంచుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సమితి సహకారంతో, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో భువనగిరిలోని ఉదిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన మహిళలకు ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలకు గార్మెంట్ కటింగ్, స్కూల్ యూనిఫార్మ్స్ తయారీ వంటి నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. భువనగిరి, వలిగొండ, బీబీనగర్, యాదగిరిగుట్ట, రామన్నపేట, మోత్కూర్, తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట మండలాలకు చెందిన సుమారు 200 మంది మహిళలకు శిక్షణ అందించడం అభినందనీయమన్నారు., శిక్షణ పొందిన మహిళలకు వచ్చే నెలలో జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫార్మ్స్ తయారీకి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. మహిళలు క్రమశిక్షణతో శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ, భువనగిరి ఏపీఎం మల్లేష్, ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు జనార్ధన్, మోత్కూర్ ట్రైనింగ్ సెంటర్ అధికారి లక్ష్మీ నారాయణ, ట్రైనింగ్ టీచర్లు పబ్బుల విజయ, గీతతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## ప్రైవేట్ స్కూల్ లకు దీటుగా అంగన్వాడి కేంద్రాము

**మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్ని వసతులను ప్రైవేటు పాఠశాలల మాదిరిగానే కల్పిస్తున్నామని తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని టీచర్ డి భార్గవి కోరారు. మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు సూచనలు చేశారు ప్రైవేట్ పాఠశాలలు లాగానే ఆటలు,పాటలు, కథలు, ఏబిసిడి పదాలను నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు

## పెన్షనర్లకి సామూహిక జన్మదిన వేడుకలు

**మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



ఏప్రిల్ మాసంలో పుట్టినరోజు జరుపుకుంటున్న పెన్షనర్లకి మోత్కూర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు భాగంగా మంగళవారం శుక్రోజు గురుమూర్తి, జక్కుల బిక్షం, సూ రోజు యాదమ్మ, కుక్కునూరు లక్ష్మారెడ్డి, శ్రీరంగం నరసయ్య లకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల అధ్యక్షులు బి యాదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అవిశెట్టి అవిమల్లు, యూనిట్ ఉపాధ్యక్షులు టి మనోహరాచారి, కార్యదర్శి వల్లభాయ్, కోశాధికారి యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి రామ్ రెడ్డి, ఏ సత్యనారాయణ, ఎస్ భాస్కర్ ఆచారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సెన్సార్ బోర్డు సభ్యునిగా మెరుగు మధు నియామకం ట్రస్మా ఆధ్వర్యంలో సన్మానం

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త మెరుగు మధు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సలహా మండలి సభ్యునిగా, సెన్సార్ బోర్డ్ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని మదర్ తెరిసా పాఠశాలలో ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, జిల్లా అధ్యక్షులు పాలకుల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు, చంద్రశేఖర్, సి. సురేష్, భాగ్యలక్ష్మి ము, తోటకూర యాదయ్య, సునీల్, ట్రస్మా నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పాముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21. ప్రభాత వార్త:**

అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 60 లక్షల రూపాయలకు పైగావిలువచేసే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు తో పాటు ఉచిత సన్న బియ్యంపంపిణీ, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇం డ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను అందిస్తూ ఆడపిల్లల పెళ్లిలకు తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకే మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వివిధ సంక్షేమ పథకాలలో



లబ్ధి పొందిన లబ్ధిదారులే ప్రచార కార్యకర్తలుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు.




## ఆర్టీసీ సమ్మెకు ఉద్యోగులు సిద్ధం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

టీఎస్ ఆర్టీసీ ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు నేటి నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెకు ఉద్యోగ సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు మిర్యాలగూడ డిపో జేఏసీ నాయకులు తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజియన్ కార్యదర్శి గోపనబోయిన శ్రీనివాస్, డిపో కార్యదర్శి వలిశెట్టి సత్యనారాయణ, యస్.సి/యస్.టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజియన్ కార్యదర్శి కడియం రమేష్, అధ్యక్షులు దైద బాల తదితరులు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 పేస్కేల్ బకాయిలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, 2021, 2025 పేస్కేలు ఔట్సోర్సింగ్ విధానం రద్దు, తదితర 32 డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించే వరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజలు ఆర్టీసీ ఉద్యోగ సిబ్బంది కి తమ పూర్తి మద్దతు తెలపాలని వారు కోరారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

### ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ వచ్చిన వాటికి వెంటనే కాంటాలు నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఐకేపీ కేంద్రాల్లో ఇప్పటివరకు ఎంతవరకు ధాన్యం కొనుగోలు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమను



సంప్రదించాలని, గన్ని బ్యాగ్లు, లారీలు సమస్య లేకుండా చూస్తామని, రోజువారిగా కాంటాలను నిర్వహించాలని సూచించారు. కాంటాలు అయిన రైతులకు డబ్బులు వెంటనే చెల్లించే విధంగా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ జవహర్ లాల్, వాడపల్లి ఎస్ ఐ శ్రీకాంత్రెడ్డి, ఏవో రుషేంద్రమణి, ఏఈవో పార్వతీ, ఏపీఎం కృష్ణమూర్తి, సీఈవో పోలు వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ డిఎస్పీగా ఆనందరెడ్డి

**మిర్యాలగూడ,ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ సూపరింటిండెంట్ ( డి.ఎస్.పి)గా తుమ్మ ఆనంద్ రెడ్డిని నియమిస్తూ డిజిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. ఇప ్పటివరకు ఇక్కడ పనిచేసిన కే రాజశేఖర్ రాజు బదిలీపై సిఐడి వింగ్ కు వెళ్లగా ఆయన స్థానంలో రాష్ట్ర ఇంటలిజెన్స్ లో పనిచేస్తున్న ఆనంద్ రెడ్డి నియామకమయ్యారు. ఆనంద రెడ్డి గతంలో ఎస్సైగా, సీఐగా మిర్యాలగూడలో పనిచేసిన అనుభవం ఉంది. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు లాండ్ ఆర్డర్ పర్యవేక్షణలో సమర్థవంతంగా పనిచేసి ప్రజల గుర్తింపు పొందారు. ఎమ్మెల్యే, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా వ్యవహరించిన రాజశేఖర్ రాజును ప్రభుత్వం సిఐడికి బదిలీ చేసింది.

# సామాజిక మాధ్య ప్రసార తప్పుడు సందేశాలను నమ్మవద్దు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21.ప్రభాతవార్త:.**

అమ్మాయిలు తమ ఫోన్ నెంబర్లు, ఫోటోలు ఎవరికి షేర్ చేయకుండా సామాజిక మాధ్య ప్రసారాల తప్పుడు సందేశాలను నమ్మి మోసపోద్దని మిర్యాలగూడ షీ టీం ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సంతోష్ నగర్+లో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో టీం సి టీం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఆడపిల్లలు సామాజిక మాధ్య విష ప్రచారాల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమం వేదికగా చాలామంది ఫోటోలను, అసంబద్ధమైన మెసేజీలను కొందరు ఆకతాయిలు ఆడపిల్లలకు పెట్టి ప్రలోభ పెట్టి ప్రయత్నం చేస్తారని వాటిని విశ్వసించవద్దన్నారు. విద్యార్థినిలు, ఆడపిల్లలు, మహిళలు అత్యవసర ఆపద కాలంలో 100 కాల్ కు ఫోన్ చేసి షీ టీం సహకారం కోరాలన్నారు. వారి వివరాలను థర్డ్ పర్సన్ కు తెలియజేయకుండా గోపియంగా ఉంచుతామన్నారు. అనవసరంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టే వారి పట్ల పోలీసులు తక్షణమే స్పందించి వారికి వీలైతేకౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు, కుదరకపోతే పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేస్తామన్నారు. ఆడపిల్లల



స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. సామాజిక మాధ్యమం వేదికగా షీ టీంకు ఫిర్యాదు చేయవచ్చని తెలంగాణలో 2014 అక్టోబర్ 24 నుండి షీ టీం పని చేస్తూ ఆడపిల్లలు, స్త్రీల రక్షణ కొరకు పనిచేస్తుందన్నారు. మగ పిల్లలు మైనర్ డ్రైవింగ్, గంజాయి మత్తు పదార్థాల వినియోగం, బెట్టింగ్, బెదిరింపులకు పాల్పడడం చేయకుండా తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనవసరంగా పోలీస్ కేసుల్లో ఇరికితే వారి జీవితం పాడవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, హోంగార్డులు ఆయూబ్, మధు తదితరులున్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ మండలంలోని టీక్యా తండా ట్రాన్స్ కో ఉప కేంద్రం 220/132/33 కె.వి నిర్వహణ పనుల నిమిత్తం 33/11 కె.వి రామచంద్ర గూడెం,33/11 కె.వి పట్టణ ,33/11 కె.వి.ఎఫ్.సి.ఐ ,33/11 కె.వి ఇందిరమ్మ కాలనీ,33/11 కేవీ ఈదులగూడెం విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని అన్ని ఫీడర్లకు ఈనెల 22 ఉదయం 7:00 నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్నట్లు రెండవ పట్టణ విద్యుత్ ఏఈ నాగేళ్ల రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయా ఫీడర్ల పరిధిలోని ఏడు కోట్ల తండా, రామచంద్ర గూడెం, బైపాస్, యాదగిరి పల్లి ( వ్యవసాయ అవసరాల), బంగారుగడ్డ, సీతారాంపురం, డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్, ముత్తిరెడ్డి కుంట, సుందర్ నగర్, నాగార్జున నగర్, హనుమాన్ పేట, అశోక్ నగర్, శాంతినగర్,సంతోష్ నగర్, వాసవి నగర్ కాలనీ, రెడ్డి కాలనీ, ప్రకాష్ నగర్, బాపూజీ నగర్, ఎఫ్ సి ఐ ఇండస్ట్రియల్ 1,2, గాంధీనగర్ ఇందిరమ్మ కాలనీ విద్యానగర్, కాలవగట్టు, వాల్య తండా, అగ్రిగోల్డ్, ఈదులగూడెం, శ్రీనగర్ కాలనీ, ఊట్లపల్లి, ఈదులగూడెం, చైతన్య నగర్, రాంనగర్, కలాల్ వాడ, రాజీవ్ నగర్, భాగ్యనగర్ కాలనీ, తాళ్లగడ్డ షాపు నగర్ ఇస్లాంపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్నందున అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలన్నారు.

# జే ఈ ఈ ఫలితాల్లో కే ఎల్ ఎన్ విజయకేతనం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



జే ఈ ఈ మెయిన్స్ మంగళవారం వెల్లడించిన ఫలితాల్లో పట్టణంలోని కే ఎల్ ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆల్ ఇండియా స్థాయిలో కే.చరణ్ 351 ర్యాంక్ (గిలి010 300244) సాధించగా, కే. శివ చరణ్ (గిలి010101405) 7577 ర్యాంక్ సాధించినట్లు కరెస్పాండంట్ కిరణ్ కుమార్ తెలిపారు.అదే విదంగా అడ్వాన్స్ లెవెల్ కి సీ హేచ్ మోనిక, ఎస్ కే అస్మా , బి .చాణక్య, పీ .శ్రీవల్లి ఎన్.మనస్విని, ఎల్ .హేమలత లు సెలెక్ట్ అయినట్లు పేర్కొన్న కిరణ్ కుమార్ ఇరువై సంవత్సరాలగా వరుస విజయాలు సాధిస్తున్న ఏకైక కళాశాల కే ఎల్ ఎన్ అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ టీ .నరేందర్ రెడ్డి పీఎల్ ఎన్ రెడ్డి , హనుమంత రెడ్డి ,బి .చైతన్య ఆనంద్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

# ఆర్థిక సహాయం అందజేత



**నూతనకల్,.. ఏప్రిల్ 21 ప్రభాత వార్త.**

.మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన ముషం ఉప్పలయ్య ఇటీవల ప్రమాదవశాత్తు బైకుపై నుండి జారిపడగా కాలు చేయి విరగడంతో వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయంగా 40 వేల రూపాయలను మంగళవారం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జట్టంగి నాగలక్ష్మి శ్రీ గణేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీలు మట్టపల్లి గంగయ్య యాదవ్ తండు శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య పొన్నాల వాసిరెడ్డి సవన్నయ్య రాఘవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నెల్లుట్ల రవి జటంగి వెంకన్న వీరబోయిన గురువయ్య వెంకన్న సోమయ్య కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ చాలిసా పారాయణములు

మేళ్ళచెరువు ఏప్రియల్21 ప్రభాతవార్త



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో మంగళవారం సందర్భముగా హనుమాన్చాలిసా పారాయణములు, తమల పాకుల తో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరనభజనలు, గుడి సేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగాజరిగాయి. ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమాలలో భాగంగ శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయములో గోమాతకు విశేషపూజలు, ప్రత్యేకపూజలు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, వెళ్ళి లచ్చయ్య, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, నరగిరినాధుని నరసింహా చార్యులు, రంగభట్టారాచార్యులు, ప్రసాదాచార్యులుతోపాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి...

**మీ పిల్లల భవిష్యత్తుకు మాది భరోసా.......**

**బడిబాటలో ఉపాధ్యాయుల హామీ**




**నేరేడుచర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త** ప్రభుత్వం పాఠశాలలో చేర్పించండి మీ పిల్లల భవిష్యత్తులో భరోసా మాది అని నేరడచర్లలోనిపీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం స్థానిక 2,9,6 వార్డులలో బడిబాట లో ర్యాలీ నిర్వహించికరపత్రాలు అందిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు ఈ సందర్భంగా నేరేడుచర్ల పురపాలిక చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్ యారవ లక్ష్మి తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విలువలతో కూడినవిద్య అందుతుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం ప్రోత్సాకగా ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల సదుపాయాలను సద్వినియోగపరుచుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలనితల్లిదండ్రులను కోరారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రించిన వస్తువులు గృహ ఆవరణలో వేశారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నేరేడుచర్ల ఏప్రియల్ 21 ప్రభాతవార్త



మంత్రించిన రాళ్ల పసుపు కుంకుమ లాంటి వస్తువులు రాత్రి వేళలో తన ఇంటి ఆవరణలో పడవేవేస్తూ తమను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ లో నరసయ్య గూడెంకు చెందిన కొప్పు గౌతమ్ మంగళవారం ఫిర్యాదు చేశారు. తనగృహం ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు పసుపు కుంకుమ దారాలతో చుట్టిన రాళ్లను గృహ ఆవరణలో వదిలి వెళుతూ తమ కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలుమార్లు ఇటువంటి చర్యలు చోటు చేసుకుంటున్నాయని తమకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ రవీందర్ కు ఇచ్చిన ఫిర్యాదుపత్రంలో పేర్కొన్నారు

## మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**





**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :** మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు అందించేందుకు నియోజక వర్గ కేంద్రంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూ మ్ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణ పరిధి లో ఉన్న ఫణిగిరి గట్టు వద్ద మోడల్ కాలనీ నిర్మాణ పనులను ఆయన హౌసింగ్ అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదు గా మోడల్ కాలనీ ప్రారంభించి పేదలకు ఇండ్ల పంపిణీ త్వరలోనే చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అన్ని వసతులతో కూడిన మోడల్ కాలనీగా ఫణిగిరి గట్టు మోడల్ కాలనీ ఉంటుందని తెలిపారు. ఈ కాలనీలో అవసర మైన ఎలక్ట్రిసిటీ, వీధి దీపాలు, రంగు రంగు మొక్కలతో కూడిన గ్రీన్ గార్డెన్, పైలాన్ స్థూపం, త్రాగునీరు వంటి అన్ని సౌకర్యాల ను ఇక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో, నిధులు వెచ్చించి ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. మోడల్ కాలనీ ఇండ్ల కోసం రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా పారదర్శకంగా నిజమైన అర్హులను మాత్రమే ఎంపిక చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు అవినీతికి పాల్పడి అనర్హులకు అర్హుల జాబితాలో చోటు కల్పిస్తే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ వీ శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హార్టికల్చర్ పిడి నాగయ్య, తహసీ ల్దార్ కవిత మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, ఇతర హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్ నగర్ రూరల్ ,ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించబడుతుందని అంగన్వాడీ సూపర్వైజర్ వి. రమాదేవి తెలిపారు. బూరుగడ్డ మాచవరం అంగన్వాడీ కేంద్రంలో 8వ పోషణ పక్వాడా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు .ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, 03 సంవత్సరాల పిల్లల పట్ల తల్లితండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , 36 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఆట పాటలతో ప్రీ స్కూల్ కార్యక్రమాలు,పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు. అనంతరం సర్పంచ్ యరగాని రాధ నాగరాజు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, పిల్లలకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ ,స్కూల్ టీచర్ వీరమ్మ , అంగన్వాడీ టీచర్లు ఉపేంద్రమ్మ,సరిత, సుజాత, తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.




## నాలుగు గ్రామ కార్యదర్శుల పోస్టులు ఖాళీ

నేరేడుచర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీల గ్రామ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు, మండలంలో 19 గ్రామపంచాయతీలో గాను 15 గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఉండగా, లాల్ లక్ష్మీపురం, జానలదిన్నె, సోమవరం, బక్కయ్య గూడెం గ్రామపంచాయతీలకు పూర్తిస్థాయి కార్యదర్శులు లేరు, నూతనంగా ఏర్పాటైన లాల్ లక్ష్మీపురం జనాల్ దిన్న గ్రామపంచాయతీలకు కార్యదర్శులను నియమించకపోవడంతో ఖాళీగా ఉన్నాయి, సోమవరం గ్రామపంచాయతీ కార్యదర్శి పదవీ విరమణ పొందగా , బక్కయ్య గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంపీఓగా ఉద్యోగం రావడంతో ఖాళీ ఏర్పడింది, ఈ గ్రామ పంచాయతీల కార్యదర్శిలనునియమించకపోవడంతో ఆయా గ్రామాలకు పంచాయతీ సేవలు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు ఉన్నతాధికారులు గమనించి ఖాళీగా ఉన్న గ్రామ కార్యదర్శుల పోస్టులను నియమించాలని కోరుతున్నారు

## గర్భిణీలు ముందస్తు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

నేరేడుచర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త



గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాలలో తప్పనిసరిగా ముందస్తు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి కోరారు పోషణ పక్షంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ అంగన్ వాడి లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పోషక విలువలు కలిగినఆహారం తీసుకోవాలి , తగినంత నిద్ర విశ్రాంతి, అవసరం అని మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ షేక్ షాహి న్ అంగన్వాడీ టీచర్ పుష్పావతి గర్భిణీ లు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాక్షిక సాంద్ర పద్ధతిలో పొట్టేళ్ల పెంపకం

## రైతుల ఇంట సిరుల పంట.....

రాజపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మన దేశంలో జనాభాతో పాటు రోజు రోజుకు మాంసాహారుల సంఖ్య కూడా పెరుగుతుంది, అలాగే గొర్రె, మేకల మాంసానికి ఎలాంటి మత పరమైన అవరోదాలు లేవు, అన్ని కాలాల్లో మంచి డిమాండ్ కూడా ఉన్నది, ఈ పరిస్థితులు దృష్ట్యా ఔత్సహికులు ఎంతో మంది జీవాల పెంపకాన్ని వాణిజ్యపరంగా పెంచేటందుకు ముందుకు వస్తున్నారు, అందులో భాగంగా రాజపేట మండలం కొత్తజాల గ్రామంలో ఠాగూర్ రాజేందర్ సింగ్ అనే రైతు పొట్టేలు పిల్లలను పెంచుతున్నారు, మండల పశువైద్యాధికారి డాక్టర్ యం చంద్రారెడ్డి ఫార్మ్ ను సందర్శించి మేలు జాతి (గడ్డి జాతి, పప్పు జాతి )బహువార్షిక పశు గ్రాసాలను పొట్టేళ్లకు మేపటం ద్వారా ఎలాంటి దాణ , దాణ దినుసులు వాడకుండా పాక్షిక సాంద్ర పద్ధతిలో జీవాలను మేపటం ద్వారా అధిక లాభాలను పొందవచ్చునని ఇచ్చిన సలహాలు, సూచనలతో పొట్టేలు పిల్లలను పాక్షిక సాంద్ర పద్ధతిలో జీవాల్ని కొద్ది సమయం నిర్ణీత ప్రదేశంలో పాక దగ్గరలోని పచ్చిక బయళ్ళు



తిప్పి ఎక్కువ సమయం పాకలో ఉంచి మేలైన గడ్డి జాతి పశు గ్రాసాలైన సూపర్ నేపియర్, జొన్న మొక్కజొన్న రకాలు, పప్పు జాతి పశుగ్రాస రకాలైన దశరథ గడ్డి( హెడ్జ్ లూసర్నె ),లూసర్న్, స్వీట్ పొటాటో వంటి పశుగ్రాసాలు చాఫ్ కట్టర్ సహాయం తో చిన్న చిన్న ముక్కలుగా చేసి సమీకృతమైన పచ్చి మేత , శుభ్రమైన నీరు అందుబాటులో ఉంచుతున్నాడు , ఈ పద్ధతిలో పెంచటం వలన జీవాలకు అన్ని రకాల పోషక పదార్థాలు(మాంసకృతులు, పిండి పదార్థాలు, ఖనిజ లవణాలు,విటమినులు) సక్రమంగా అంది త్వరగా ఎదుగుతున్నాయి. పొట్టేలు పిల్లలు మంచి బరువు వస్తుంది,వ్యాధుల బెడద తగ్గుతుంది,ప్రతి పొట్టేలు పిల్లలను పరిశీలించడం లెక్కించడం, మందులు త్రాగించడం టీకాలు వేయడం తేలికగా ఉంటుంది, పచ్చిక బయళ్ళు తగ్గిపోతున్న ఈ రోజుల్లో, పాక్షిక సాంద్ర పద్ధతిలో ఆచరించడం వలన మేపుకొరత గురించి జీవాలు చాలా దూరం నడవడం వల్ల శక్తి కోల్పయే పరిస్థితి గురించి కంగారు పడాల్సిన అవసరం అంతగా ఉండదు . అదేవిధంగా అంటువ్యాధుల బెడద కూడా ఉండదు, ఈ పద్దతిలో పొట్టేలు పిల్లలను పెంచటం వలన తక్కువ సమయంలో అధిక బరువు పెరిగి , దాణ మీద పెట్టె ఖర్చులు తగ్గి అధిక లాభాలు వస్తాయి. మంగళవారం జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ యన్ మోతిలాల్ సందర్శించి ఈ రైతు పొట్టేలు పిల్లలను పాక్షిక సాంద్ర పద్ధతిలో పెంచడం ద్వారా అధిక లాభాలు ఉన్నాయని అదేవిధంగా జిల్లాలో ఉన్న గొర్రెల మేకల పెంపకదారులు ఈ పద్ధతి ద్వారా గొర్రెల మేకలను పెంచడం ద్వారా అధిక లాభాలుపొందటమే కాకుండా దాణ ఖర్చును తగ్గించుకోవచ్చునన్నారు. .ఈ కార్యక్రమం లో ప్రాంతీయ పశు వైద్యశాల, బోనగిరి సహాయ సంచాలకులు డాక్టర్ కే గోపిరెడ్డి, రైతులు కే రాంరెడ్డి,సంజీవరెడ్డి, టాగూర్ రాజేందర్ సింగ్ పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని కలెక్టర్ ఆదేశాలు

రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త

చల్లూరు అక్రమ మైనింగ్ వ్యవహారంపై అప్పటి జిల్లా కలెక్టర్ చేసిన ఆదేశాలు నేటికీ అమలుకు నోచుకోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమ మైనింగ్, బ్లాస్టింగ్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ఐఏఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. రాజపేట మండలం, చల్లూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 322/4లో అనుమతులు లేకుండా భారీ రాతి క్రషర్ నిర్వహణ జరుగుతోందని ఫిర్యాదులు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్ రావు సమర్పించిన పిటిషన్‌లో, ప్రభుత్వ భూమి అక్రమ ఆక్రమణ, నకిలీ పత్రాలతో అనుమతులు పొందడం, పర్యావరణానికి నష్టం కలిగించడం వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. ఈ అక్రమ కార్యకలాపాల వల్ల గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, నిరంతర బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లకు నష్టం, కాలుష్యం పెరుగుదల, జీవన విధానంపై ప్రభావం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి ఆర్డీవో మరియు మైన్స్ జియాలజీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్‌కు కలెక్టర్ దర్యాప్తు నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పూర్తి నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ వ్యవహారంపై జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మరియు రాజపేట తహసీల్దార్‌కు కూడా సమాచారాన్ని అందజేసి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాగా ఇప్పటికీ మైనింగ్ వ్యవహారంపై కంటి తుడుపు చర్యలు మాత్రమే జరిగాయి.

# నిబంధనల ప్రకారమే పనులు

## బీర్ల ఐలయ్యకు సంబంధం లేదు..

... రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రాజపేట మండలం చెల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 322 సర్వేనెంబర్ లోని శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్, శ్రీని డెవలపర్స్ పై, యాజమాన్యం పై, క్రషర్ విషయంలో, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై వస్తున్నవస్తున్న ఆరోపణలు మాకు తీవ్రంగా బాధ కలిగిస్తున్నాయని, బీర్ల ఐలయ్యకు క్రషర్ పనులకు ఎలాంటి సంబంధం లేదని ఈ నేపథ్యంలో అసలు వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం బాధ్యత అంటూ సంస్థ మేనేజింగ్ పార్ట్నర్లు కర్నాటి శ్రీదేవి కర్నాటి యశ్వంత్ లు వివరించారు. మంగళవారం వెంచర్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు చెప్పారు. 2019 ఏప్రిల్ నెలలో, శ్రీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ పేరుతో 70 ఎకరాల భూమికి డీటీసీపీ ద్వారా లేఅవుట్ అనుమతులు పొందామని, లేఅవుట్ ప్రాంతంలో ఎక్కువగా రాయి ఉండటంతో, అభివృద్ధి పనుల కోసం బ్లాస్టింగ్ అవసరం ఏర్పడడంతో సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందినట్లు చెప్పారు. ఆ కారణంగా ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై క్రషర్ పనులతో సంబంధాలు ఉన్నాయని చెప్పడం భావ్యం



కాదన్నారు. కాగా ప్రభుత్వం ద్వారా అన్ని రకాల అనుమతులు ఉన్నాయని చెప్పి ఎలాంటి పత్రాలు కూడా విలేకరులకు చూపకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. క్రషర్ లేఅవుట్ల వ్యవహారంలో విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబు చెప్పలేకపోయారు. మీడియా సమాజంలో చెప్పిన విషయాలు వాస్తవ దూరంగా ఉన్నాయని అనుమానాలు వచ్చే విధంగా వారు ప్రవర్తించడం విశేషం.

# విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు తొలగించాలని వినతి

రాజాపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రాజాపేట :మండలంలోని చల్లూరు గ్రామంలో విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ కేబుల్స్ వల్ల విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ విధులను ఆటంకం ఏర్పడుతుందని, షార్ట్ సర్క్యూట్ల ఇతర ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. ఉద్యోగులకు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీయవచ్చు అన్నారు. ఈ అనధికార కేబుళ్లను వెంటనే తొలగించకపోతే, విద్యుత్ చట్టం కింద అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పరిణామాలకైనా సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

రాజపేట ఏఈకి, స్థానిక చల్లూరు లైన్‌మ్యాన్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే జోక్యం చేసుకుని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని, కేబుళ్లను వెంటనే తొలగించాలని జి శ్రీకాంత్ కోరారు.




# ముల్లగూడెంలో హెల్త్ క్యాంప్

రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవా

రాజాపేట మండలం మల్లగూడెం గ్రామం లో మంగళవారం మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమానికి, మల్లగూడెం సర్పంచ్ జెన్నపల్లి బాలరాజ్ రెడ్డి, ఉపసర్పంచ్ రెడ్డబోయిన కవిత రాజు, వార్డు సభ్యులు, నీల కనకమ్మ రాములు , గొడుగు బ్రహ్మయ్య , నీల జహంగీర్, గొడుగు కల్పన కనకయ్య , బోయిని నాగరాజు , పంచాయతీ కార్యదర్శి చక్రధారి , ఉషారాణి సులోచన, భాగ్యమ్మ, గ్రామ పెద్దలు ,ప్రజలు మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.,

# అక్షర తృతీయ సందర్భంగా సామూహిక పారాయణం.



రాజాపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రానికి చెందిన జై శ్రీమన్నారాయణ భక్త బృందం అక్షర తృతీయ పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టారు. చామకూర మల్లారెడ్డి నివాసగృహంలో ప్రత్యేక పూజలు జరిపారు. కుటుంబ సభ్యులు సమీప నివాసితులు పాల్గొనగా జై శ్రీమన్నారాయణ భక్త బృందం పారాయణం నిర్వహించారు. లలిత విష్ణు సహస్ర పారాయణం గోవింద నామాలు మణిద్వీప వర్ణన పారాయణ కార్యక్రమాలు సామూహికంగా చేపట్టారు. అనంతరం అమ్మవారికి మంగళహారతి నైవేద్య సమర్పణ చేసి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్యలక్ష్మి, భోగ లత, ఉప్పల స్వప్న, నాళ్ల పద్మ, బెజుగం స్వప్న, పుష్పలత బెజగం రాజేశ్వరి, పరమేశ్వరి, చామకూర అరుణ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం.

రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రాజాపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం పండుగ వాతావరణం లో ఆనందంగా సాగింది. యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీరాములు, తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, రాజపేట మండల హౌసింగ్ ఏఈ వివేక్, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవము గృహప్రవేశాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి భోజనాలు చేశారు పూజల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంత ఇంటి కల నెరవేరిందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోయ మధు, రంగా నరేష్, రాంజీ నాయక్, నరేష్ రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, రాజపేట ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, తదితరులున్నారు.



# మహిళా బిల్లు పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదు

**తుంగతుర్తి. ఏప్రిల్ 21. ప్రభాతవా**

భారతీయ జనతా పార్టీ కి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదని సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలను అత్యున్నత పదవి లో నియమించింది అలాంటి కాంగ్రెస్ పార్టీ మీద అబాండాలు వేయడం మానుకోవాలి అని హితావు పలికారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో 2023 లోనే ఏకగ్రీవంగా ఆమోధించింది. ఇప్పుడు లోక్ సభలో విఫలమైంది ఏమిటంటే మహిళా బిల్లు ముసుగులో దేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల స్థానాల సంఖ్య ను పెంచడానికి, నియోజకవర్గా ల పునర్విభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే అయినటువంటి 131 రాజ్యాంగ సవరణ బిల్లు అని మహిళా రిజర్వేషన్ బిల్లు ను కొత్తగా తీసుకురావలసిన అవసరం లేదన్నారు. డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కుటిల ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మహిళా బిల్లు ను అమలు చేయకుండా భారతీయ జనతా పార్టీ యే అడ్డుపడుతుందని మహిళా లోకం గమనించి బిజెపి కి తగిన బుద్ది చెప్పాలన్నారు






# సంక్షేమ వసతి గృహాలలో సమస్యలపై నివేదికలు అందించాలి

**.వేసవి సెలవులలో వసతి గృహాలలో ఉన్న రిపేర్లను పరిష్కరించాలి.**

**సూర్యాపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

ఇమాంపేట కేజీబీవి స్కూల్ లో ఫ్యాన్ లు, మైనర్ రిపేర్ల కోసం తక్షణమే రూ.50వేలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్. సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్స వాల సందర్భంగా సూర్యాపేటలోని కేజీవిబిని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెస్ కమిటీలు సక్రమంగా రిజిస్టర్ మెంటెయిన్ చేయాలని, రోజు వారీగా స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్స వాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో రిపేర్లను గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. రిపేర్ల కోసం నివేదికను అందించాలని తెలిపారు.గతంలో కంటే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వసతి గృహాలలో రెగ్యులర్ గా పేరెంట్స్, టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సమస్యలపై చర్చించుకోవాలని సూచించారు.. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం వంట శాల, స్టోర్ గదులను, లివింగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీవిబిలో ఫ్యాన్లు, మైనర్ రిపేర్ల కోసం కలెక్టర్ అవైలబుల్ నిధుల నుండి రూ.50వేలు అందించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిబేట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఓ.నారాయణమ్మ, జిసిడిఓ పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు

# మైనర్ల కు వాహనాలు ఇవ్వకూడదు.

**సూర్యాపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీనరసింహ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు

**మైనర్ లకు వాహనాలు ఇవ్వకండి**

జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగినదని తల్లిదండ్రుల, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి మరియు ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని కావున మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

# వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 21(ప్రభాత వార్త)**

: అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కార్మికులకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తరువాత మాత్రమే పనులకు వెళ్లాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత, పిట్టి రావడం, అపస్మారక స్థితి వంటి సమస్యలు కలుగుతాయని వివరించారు. తరచూ మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించడం, టోపీ, గొడుగు, తేలికపాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోకూడదని సూచించారు.ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ



కార్యకర్తలు, పోస్టాఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల లలిత రాంమూర్తి యాదవ్ , సూపర్వైజర్ లలిత, ఏంఎల్హెచ్పి గౌతమి, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, ఆశ కార్యకర్తలు సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు



# జేఈఈ మెయిన్స్ లో జయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**సూర్యాపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

జేఈఈ మెయిన్స్ లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట నుండి 5 విద్యార్థులు 99 పైన పర్సంటేజ్ 26 గురు విద్యార్థులు 90 ఆపైన 74 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. కళాశాలకు చెందిన ఎన్. సాయి రిత్విక్ 99.55, జి శ్రీనిక 99.43, ఎస్ ఆశువర్ధన్ 99.36, ఎం రితిన్ శెట్టి 99.23, సిహెచ్ శివకుమార్ 99.09, ఎస్కే నేహా 98.68, డి సిరి 97.16, ఎండి హాదియా 96.96, జీ వంశీ 96.09, జి హర్షిత 95.92, వి గౌతమ్ కుమార్ 95.71 పర్సంటేజ్ సాధించారని తెలిపారు. ఆల్ ఇండియా అన్ని కేటగిరీ లలో 115, 563, 862, 963 లతో పాటు 5000 లోపు 10 ర్యాంకులు, 10000 లోపు 18 ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు అభినందించారు

# విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి.

**కానిస్టేబుల్ ఫిర్యాదుతో ముగ్గురు పై కేసు నమోదు**

**.మోతె, ఏప్రిల్ 21 ప్రభాత వార్త...**

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే క్రమంలో విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు అతని అనుచరులు దాడి చేసిన ఘటన మండల పరిధిలోని కూడలి గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు మోతె ఎస్ఐ అజయ్ కుమార్, మండల తహశీల్దార్ సంయుక్తంగా వాగు వద్ద ప్రత్యేక పికెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ పికెట్ వద్ద రోజూ 24 గంటల పాటు ఒక కానిస్టేబుల్, ఒక జీపీఓ అధికారి విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కానిస్టేబుల్ కృష్ణంరాజు, జీపీఓ సుధాకర్ విధుల్లో ఉండగా కాకరవాయి నుంచి కూడలి వైపు వస్తున్న ఇసుక లోడ్ ట్రాక్టర్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. అయితే ట్రాక్టర్ డ్రైవర్ ఆగకుండా వేగంగా వెళ్లిపోవడంతో కానిస్టేబుల్ తన ద్విచక్ర వాహనంపై వెంటాడి ట్రాక్టర్‌ను ఆపాడు.వాహన పత్రాలు కోరగా డ్రైవర్ సమాధానం ఇవ్వలేకపోయాడు.ఇదే సమయంలో అతనితో పాటు ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు కలిసి కానిస్టేబుల్‌పై దాడి చేసి కింద పడవేసి, అనంతరం ట్రాక్టర్‌తో అక్కడి నుంచి పరారయ్యారు.ఘటన సమయంలో వెనుక నుంచి కారులో వచ్చిన వ్యక్తి తాను సోలిపురం గ్రామ సర్పంచ్ అని చెప్పుకుంటూ ట్రాక్టర్‌ను ఎందుకు ఆపుతున్నావని దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రావికుంట తండాకు చెందిన భూక్యా మధు (ట్రాక్టర్ డ్రైవర్), భూక్యా శ్రీకాంత్, సునావత్ అశోక్ (సోలిపురం సర్పంచ్) పేర్లు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు.

# శిశువు ఎదుగుదలకు పోషకాహారం కీలకం

**ఐసీడీఎస్ సూపెర్వైసర్ కైరునీసా**

**తిరుమలగిరి ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు గర్భస్థ సమయం నుండే తల్లి తీసుకునే పోషకాహారం ఎంతో కీలకమని ఐసీడీఎస్ సూపెర్వైసర్ కైరునీసా అన్నారు.తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తిరుమలహిల్స్ అంగన్వాడీ సెంటర్లో సోమవారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. మెదడు అభివృద్ధి చెందే మొదటి 100 రోజులు అత్యంత కీలకమని, ఆ సమయం లో తల్లులు అప్రమత్తంగా ఉంటూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరిగేలా చూసుకోవాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని కోరారు. తల్లి పాలు ఇవ్వడం వాళ్ళ బిడ్డ రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, తల్లికి రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా నిరోధించవచ్చని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గర్భినీలు, బాలింతలు, పిల్లల తల్లి తండ్రులు మరియు అంగన్వాడీ టీచర్ కె. చంద్రకళ, ఆయా ఎస్ . పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



మండలంలోని జనంపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ కూతురి పట్టువస్త్రాల అలంకరణ కార్యక్రమానికి మంగళవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశబోయిన మల్లేశం, పల్లివాడ గ్రామ సర్పంచ్ ఖమ్మంపాటి శ్రీనివాస్, జనం పెల్లి వార్డు సభ్యులు నల్ల సైదులు,నాయకులు బొక్క మాధవరెడ్డి, ఎం.డి ఆమేర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యలో రాణిస్తేనే సమాజంలో మంచి భవిష్యత్తు

**చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల వైద్యాధికారి గురువా రావు, చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ లు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో వివిఆర్ ఫంక్షన్ హాల్ లో ల్ మంగళవారం ట్రినిటీ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్ మరియు మండల విద్యాధికారి గురువా రావు గారు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసం అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఇష్టపడి చదవాలని కోరారు. అలాగే ట్రినిటీ హైస్కూల్ యజమాన్యం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ విద్యార్థులకు సమాజంలో ఎలా ఉండాలో సూచనలు చేస్తూ విద్యార్థి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. మండల విద్యాధికారి గురువా రావు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది ఇంతకు ముందు యూనివర్సిటీలో ఉండే సాంప్రదాయం కానీ కాలక్రమమైన ఇప్పుడు ట్రినిటీ హైస్కూల్లో కూడా గ్రాడ్యుయేషన్ డే జరపడం ఎంతో అభినందనీయమని యజమాన్యాన్ని అభినందించారు. గ్రాడ్యుయేషన్ డే జరపడం చిన్నపిల్లల చదువు మీద మరింత శ్రద్ధ పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి కలుస్తుందన్నారు. చిన్న పిల్లలకు తల్లిదండ్రులు అన్నం తినిపించేటప్పుడు చందమామను చూపించేది కానీ నేడు సెల్ ఫోను చూపించి అన్నం తినిపిస్తున్నారు. సెల్



ఫోన్ లేకుండా రోజు గడవడం లేదు కానీ తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోను వాడడం తగ్గించాలన్నారు. పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు తమ సెల్ ఫోను వాడకం తగ్గించి పిల్లలతో రోజు ఒక గంట సేపు వారితో గడిపితే పిల్లల్లో మార్పు వస్తుందన్నారు. పిల్లలు చదువు పట్ల మరింత ఆసక్తి పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల కన్వీనర్ వెన్ రెడ్డి సంధ్యా రాజు, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల, చింతల కరుణ, పబ్బు వంశీ, బడుగు శ్రీరాములు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## లక్కారం వద్ద వెహికల్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

హైదరాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లక్కారం స్టేజి వద్ద వెహికల్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కోరారు. మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఆ గ్రామానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పట్టణవాసులు ఎమ్మెల్యేని కలిసి ఈ మేరకు విన్నవించారు వద్ద జాతీయ రహదారి కి ప్రస్తుతం పియుపి అండర్పాస్ బ్రిడ్జి ఉందని రోడ్డు విస్తరణ జరుగుతుంది పియుపి బ్రిడ్జిని వెహికల్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. వెహికల్ అండర్ పాస్ నిర్మాణం లేకపోవడం వల్ల లక్కారం గ్రామానికి రావాలంటే స్కూల్ బస్సులు భారీ వాహనాలు ధర్మోజి గూడెం వద్ద యూటర్న్ చేసుకొని



రావాల్సి వస్తుందని దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి వివరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, 08 వ వార్డు అధ్యక్షులు పాశం శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు గుండెబోయిన నర్సింహా, పాశం రవి తేజ తదితరులు పాల్గొన్నారు

## బుద్ధునితో నా ప్రయాణం కరపత్రం విడుదల చేసిన మాజీ సీఎల్పీ నేత

**నాగార్జునసాగర్ ప్రభాతవా ఏప్రిల్ 21**

బుద్ధునితో నా ప్రయాణం మహా నాటిక కరపత్రాన్ని మాజీ సియల్పి నేత కుందూరు జానారెడ్డి , తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు , కవి రచయిత మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ చేతుల మీదగా మంగళవారం నాడు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మన దుఃఖానికి మన కోరికలే కారణం అన్న బుద్ధుడు పరమత సహనాన్ని ఆచరించి కబీర్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన జ్యోతిరావు పూలే నాకు ఆ ముగ్గురు గురువులు అని ప్రకటించుకున్న బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం,సోదరత్వం, నా సామాజిక తాత్వికత అని ఆ లక్ష్యాల సాధన కోసం మనకు రాజ్యాంగాన్ని రూపొందింపజేసి భారతదేశ సామాజిక ఆర్థిక రాజకీయ చిత్రపటంపై చెరగని సంతకం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తినిచ్చిన బుద్ధుడి బోధనలను బుద్ధునితో నా ప్రయాణం అనే అద్భుతమైన నాటకంగా మలచిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి నృత్య గేయ నాటకాన్ని దేశంలోని వేర్వేరు ప్రాంతాలలో వేరువేరు భాషలలో ప్రభంజనం సృష్టిస్తున్నది అన్నారు. అందులో భాగంగా



మన హాలియా పట్టణ కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముvva రామారావు సౌజన్యంతో ఏప్రిల్ 24 న సాయంత్రం 6 గంటల నుండి శ్లోక స్కూల్లో బుద్ధునితో నా ప్రయాణం అనే అద్భుతమైన మహా నాటిక ప్రదర్శించబడుతుందని కావున విద్యార్థులు,యువకులు, విద్యావంతులు,తల్లిదండ్రులు, మానవత్వాన్ని సమానత్వాన్ని సామాజిక విలువలను ప్రేమించే వారు,కుల వివక్షతను అంటరానితనాన్ని మతవిద్వేషాన్ని మూఢవిశ్వాసాలను వ్యతిరేకించే వారందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల గిరి సాగర్ ఎంఈఓ.కె. శ్రీనివాస్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.కొండల్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, నాటిక ప్రచార కమిటీ సభ్యులు మేదరి కిరణ్ కుమార్, ఆడెపు శివకుమార్, ప్రజా గాయకుడు కంచి శ్రీనివాస్, స్వతంత్ర బాబు, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు




## జనగణన ను సమర్ధంగా నిర్వహించాలి

**మోతె, ఏప్రిల్ 21 ప్రభాత వార్త**



..జనగణన కార్యక్రమాన్ని ఎనిమినేటర్లు సమర్థంగా నిర్వహించాలని తహసీల్దార్ వెంకన్న సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జనగణన ఎనిమినేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశ జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు.జనగణనలో ఖచ్చితమైన సమాచార సేకరణ ఎంతో ముఖ్యమని, ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను సరిగా నమోదు చేయాలని ఎనిమినేటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ట్రైనర్లు సిహెచ్. సింహాద్రి, ముంతా శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కుంట్ల గూడెంలో నేతన్నలకు మెగా వైద్య శిబిరం



**చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని కుంట్లగూడెంలో చేనేత సహకార సంఘం భవనంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా చేనేత కార్మికులకు , చేనేత ప్రజలకు ప్రత్యేక వైద్య శిబిరంను మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ అన్యాలపు నరేష్ గారి చేతుల మీదుగాప్రారంబించారు. ప్రత్యేవైద్య నిపుణుల చేత ఉచిత కంటి పరీక్షలు, ఎముకల వైద్యులచే పరీక్షలు, జనరల్ ఫిజీషియన్ చేవైద్య పరీక్షలు చేసి అవసరమున్న వారికి రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిని చేశారు. రేయింబవలు కష్టపడి నేసే నేతన్నల ఆరోగ్య పరిరక్షణ మనందరి భాద్యత, ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉందని సర్పంచ్ నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులుమిర్యాల గోవర్ధన్, ఏ డి శ్రీ నివాసరావు, ఏ డి ఓబాల మోహనరెడ్డి, స్పెషలిస్ట్ డాక్టర్స్, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, గుండు వెంకటేశం, గుండు లక్ష్మణ్, వల్లనేటి అనిల్ కుమార్, మిరియాల అంజమ్మ, సంఘం కార్యవర్గ సభ్యులు, వైద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే దిశగా సృజనాత్మక చర్యల

**బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 85 ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టల్ రెసిడెన్షియల్లో చదివే విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే దిశగా సృజనాత్మక కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మండలంలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం రెండో రోజు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్, ప్రసంగం, డిబేట్ డాన్స్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీల ద్వారా తమలోని విశ్లేషణాత్మక దృష్టిని మెరుగుపరచుకుంటారని అన్నారు. ప్రకృతి, సాంస్కృతి, సామాజిక అంశాలపై సృజనాత్మక కల్పిస్తూ డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలకు కూడా నిర్వహించడంతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాల వంట గదులు ఆహార నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూడాలన్నారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో ఉండాలని తెలిపారు. పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## హెచ్ పి వి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) టీకా కార్యక్రమాన్ని మండలంలో విస్తృతంగా అమలు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో హెచ్ పి వి టీకా క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ హెచ్ పి వి టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. హెచ్ పి వి వైరస్ ప్రధానంగా మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్‌కు కారణమవుతుందని, చిన్న వయసులోనే ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. సాధారణంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ టీకా అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత టీకాను తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ టీకా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం సర్పంచ్ నందిగామ శ్రీనివాస్, సి హెచ్ఓ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ధూన్సీ రాణి, ఉప సర్పంచ్ కాల్వ వీరేశ్వరరావు, వార్డు మెంబర్ చేకూరి వెంకట్ నారాయణ, కార్యదర్శి ఇందిర, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆశా కార్యకర్త యశోద పాల్గొన్నారు.

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 21 ,ప్రభాతవార్త



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అర్చకులచే 108 తమల పాకులతో ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ,ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్త ఎరగాని సతీష్, నరేష్, నాగేశ్వరావు, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, లక్ష్మి,పుష్ప, నర్సమ్మ,గూడెపు శ్రీనివాస్, సీతమ్మ,ములుగు లింగం బాబు ,సత్యవతి,కర్నాటి శ్రీనివాస్ ,పద్మావతి,దేవులపల్లి అజయ్, అమిత, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, వై రమేష్,వై ఉపేందర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 48 ఏళ్ల తర్వాత కలిసిన పాత మిత్రులు

**నల్లగొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త,** నల్గొండ నాగార్జున డిగ్రీ కళాశాల 1975-1978 బ్యాచ్ (బి.ఏ. ఈపిపి) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మధుర జ్ఞాపకాలతో ఘనంగా ముగిసింది. దాదాపు 48 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పాత మిత్రులంతా ఒక్కచోట చేరడంతో ఆ ప్రాంతం పాత జ్ఞాపకాలతో సందడిగా మారింది. ఈ ఆత్మీయ సమావేశానికి తెలంగాణ పెన్షనర్స్ రిటిడి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత స్నేహితులు తిరిగి కలుసుకోవడం ఒక అపురూపమైన అనుభూతి అని, సమాజంలో మానవ సంబంధాల ను, అనుబంధాలను బలోపేతం చేయడానికి ఇలాంటి సమ్మేళనాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అరగంట కాదు.. ఏకంగా 48 ఏళ్ల నాటి జ్ఞాపకాల ను నెమరువేసుకుంటూ, నాటి విద్యార్థి దశ రోజులను మిత్రులు ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నర్సయ్య, కర్ణం శ్రీకాంత్, పి. వెంకటరెడ్డి, ప్రేమకుమారి, సుశీల, సుధాకర్ రెడ్డి, ఎరుకల సత్తయ్య, జనార్ధన్ రెడ్డి, ఎం.ఎ. మస్తాన్, రామస్వామి తదితరులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

## పిడిఎఫ్ బియ్యం పట్టివే.. ముగ్గురిపై కేసు నమోదు



గరిడేపల్లి,ఏప్రిల్ 21, ప్రభాతవార్త :అక్రమంగా నిల్వ ఉంచిన 29 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ మంగళవారం తెలిపారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాచవారిగూడెం గ్రామానికి చెందిన గుడిపాటి వెంకటేశ్వర్లు, గుడిపాటి కనకయ్య, ముప్పారపు రామారావులు అక్రమంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాలకు పంపే బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచారన్న సమాచారం తో వెంటనే సిబ్బందితో గ్రామానికి వెళ్లి వారి వారి ఇండ్లలో పరిశీలించి చూడగా బియ్యం లభ్యమైనట్లు తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యానికి సంబంధించిన విషయాన్ని సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించినట్టు తెలిపారు. సివిల్ సప్లై ఆర్ఐ చెన్న కృష్ణారెడ్డి వచ్చి పంచనామా నిర్వహించి వెంకటేశ్వర్లు ఇంట్లో 22 క్వింటాలు, కనకయ్య ఇంట్లో 3 క్వింటాలు,రామారావు ఇంట్లో నాలుగు క్వింటాల బియ్యం స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పెరిందేవిగూడెంలో ఘనంగా చిన్నారుల స్నాతకోత్సవం

**కట్టంగూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలం పెరిందేవి గూడెంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వినూత్నం గా స్నాతకోత్సవం (గ్రాడ్యుయేషన్ డే) నిర్వహించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని, ఉన్నత తరగతులకు వెళ్తున్న విద్యార్థుల ను ఉత్సాహ పరిచేందుకు పాఠశాల ఉపాధ్యాయురాలు పావని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బొల్లేపల్లి గ్రామ సర్పంచ్ వల్లపు వెంకట నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు పట్టాలను అందజేసి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు పావని మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్పిస్తూ వారిని సర్వతోముఖాభివృద్ధి వైపు తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు. చిన్నారులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో గొప్ప విజేతలుగా నిలుస్తారని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, ఆర్టీఐ యాక్టివిస్ట్ ఉబ్బని రాజు, నాగేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 21** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నార్కెట్‌పల్లి పట్టణంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు పనులు చేపట్టారు. వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనుల ద్వారా పట్టణ ప్రజలకు స్థిరమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు, నిర్వహణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, కార్యనిర్వహణ అధికారి సీహెచ్ రవి కుమార్, విద్యుత్ శాఖకు చెందిన సీఈ, ఎస్ఈ, డీఈ, ఏడీ, ఏఈలు, లైన్ మెన్లు మరియు ఇతర అధికారులు, సిబ్బంది కూడా పాల్గొని పనులను పర్యవేక్షించారు.

## గోపలాయపల్లిలో ప్రత్యేక పూజలు

### భక్తులను ఆహ్వానిస్తున్న ఆలయ నిర్వాహకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 21** ప్రసిద్ధ హరిహర క్షేత్రం మండలంలోని గోపలాయపల్లి గ్రామంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం మరియు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ప్రతినెల రోహిణి నక్షత్రమును పురస్కరించుకొని సుదర్శన హోమం ఆరుద్ర నక్షత్రం ను పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడం క్షేత్రం యొక్క ప్రాశస్త్యం. మంగళవారం రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 10:30 గంటలకు శ్రీ సుదర్శన హోమం నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి నెల రోహిణి నక్షత్రం సందర్భంగా ఈ హోమాన్ని నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 22, బుధవారం ఉదయం 10:30 గంటలకు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం కూడా భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుంది కావు నఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు స్వీకరించి దైవ అనుగ్రహం పొందాలని ఆలయ అధికారులు కోరుతున్నారు. హోమం, కళ్యాణం వంటి కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమాలను వ్యవస్థాపక ధర్మకర్తలు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో నిర్వహించగా, కార్యనిర్వాహక అధికారిగా చిట్టెడి వెంకట్ రెడ్డి, ఆలయ అధికారులు,భక్తులు పాల్గొన్నారు .

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

: బాధిత కుటుంబానికి ..30,000 ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 21** మండలంలోని ఔరవాణి గ్రామంలో మానవత్వం మరోసారి వెలుగుచూసింది. గ్రామానికి చెందిన మాధగోని శ్రీకాంత్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో ఔరవాణి దుర్గ దేవి అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.30,000 ఆర్థిక సహాయంఅందజేశారు. మాధగోని శ్రీకాంత్ గ్రామ యువకుల్లో చురుకైన వ్యక్తిగా, అందరికీ అందుబాటులో ఉండే మిత్రుడిగా, సోదరుడిగా పేరుపొందిన వ్యక్తి. ఆయన ఆకస్మిక మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని గ్రామస్తులు ప్రార్థించారు.కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవాలనే ఉద్దేశంతో గ్రామ యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ఈ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, కమిటీ సభ్యులు పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ ఘటన గ్రామంలో ఐక్యత, సహకార భావాన్ని ప్రతిబింబిస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ...

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:



రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మిసాయి గార్డెన్ సాంస్కృతిక కళాబృందం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పీ సంపత్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్లను పంపిణీ చేసి, రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం లక్ష్మీ సాయి ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, ఎస్ఐ సురేష్, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లు ఎప్పుడు ఇస్తారో

.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆశగా ఎదురుచూస్తున్న

1.35 లక్షల లబ్ధిదారులు

దరఖాస్తుల స్వీకరణకు లభించని గ్రీన్ సిగ్నల్

వృద్ధుల తప్పని కడగండ్లు

ప్రభుత్వానికి వినిపించని విలాపనలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేయూత పింఛన్ల సమస్య రోజురోజుకీ తీవ్రమవుతూ మానవీయ సంక్షోభంగా మారుతోంది. సామాజిక భద్రతకు కీలకమైన ఈ పింఛన్లు వేలాది నిరుపేద కుటుంబాలకు ప్రాణాధారంగా ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం అవే అందని ఆశలుగా మిగిలిపోయాయి. వృద్ధులు, వితంతులు, వికలాంగులు జీవితం చివరి దశలో కనీస భరోసా కోసం ఎదురుచూస్తూ రోజులు లెక్కపెడుతున్నారు.ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు పూర్తయినా కొత్త పింఛన్ల మంజూరుపై ఎలాంటి స్పష్టత లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ముఖ్యంగా నాలుగేళ్లుగా కొత్త పింఛన్ల మంజూరు పూర్తిగా నిలిచిపోవడం వల్ల అర్హులైన లబ్ధిదారులు తీవ్ర నిరాశలోకి జారుతున్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వేలాది మంది ఇప్పటికీ ఆమోదం కోసం ఎదురు చూస్తుండగా, కొత్తగా అర్హత సాధించిన వారికి దరఖాస్తు చేసే అవకాశమే లేకుండా పోయింది.జిల్లా వ్యాప్తంగా సుమారు 1.35 లక్షల మంది కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని అంచనాలు సూచిస్తున్నాయి. ఇందులో వృద్ధులే అధికంగా ఉండటం గమనార్హం. కుటుంబ సభ్యులపై ఆధారపడలేని పరిస్థితుల్లో ఉన్న వారు రోజువారీ అవసరాల కోసం కూడా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో పింఛన్ లేకపోవడంతో వృద్ధులు అప్పులు చేసి జీవనం సాగిస్తున్న దుస్థితి కనిపిస్తోంది.గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు పింఛన్ ఆశతో వచ్చే ప్రజలతో నిత్యం కిటకిటలాడుతున్నాయి. ఎప్పుడు ప్రారంభిస్తారోననే ప్రశ్నకు అధికారుల దగ్గర సరైన సమాధానం లేకపోవడం గమనార్హం. పైస్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో దరఖాస్తుల స్వీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి అర్హుడికి పింఛన్ అనే హామీ అమలు కాకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తోంది. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులపై ఒత్తిడి పెరుగుతోంది. పింఛన్ కోసం ప్రజలు వారిని నేరుగా ప్రశ్నించే స్థాయికి చేరుకున్నారు.పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వారి పరిస్థితులు హృదయ విదారకంగా మారుతున్నాయి. వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మందులు కొనలేని పరిస్థితి, వికలాంగులు ఉపాధి లేక జీవన పోరాటం చేయడం, వితంతులు కుటుంబ పోషణలో తీవ్ర కష్టాలు పడడం వంటి సంఘటనలు రోజువారీగా కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పింఛన్ లేకపోవడంతో ఆకలి కేకలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికే కొన్ని మండలాల్లో వృద్ధులు పింఛన్ మంజూరుకు డిమాండ్ చేస్తూ పాదయాత్రలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. సామాజిక సంఘాలు, ప్రజా సంస్థలు కూడా ఈ సమస్యపై గళమెత్తుతున్నాయి. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలని, కొత్త దరఖాస్తుల స్వీకరణను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.చేయూత పింఛన్ల అంశం ఇప్పుడు కేవలం సంక్షేమ పథకం సమస్యగానే కాకుండా, ప్రజా ఉద్యమంగా మారే దిశగా పయనిస్తోంది. తక్షణ నిర్ణయం తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 90 వేల102 మంది పెన్షన్లు పొందుతున్నారు. ఇందులో 35వేల730 మంది వృద్యాప, 36 వేల119 మంది వితంతువులు, 12వేల512 మంది వికలాంగులు, 5వేల594 గీత కార్మికులు ,3వేల25 చేనేత కార్మికులు, 500 ఫైలేరియా, 222 డయాలసిస్, 2476 మంది ఒంటరి మహిళలు, 915 బీడీ కార్మికుల చొప్పున జిల్లాలో ప్రతినెల పెన్షన్ పొందుతున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబరు 28 2023 నుంచి జనవరి 6 2024 మధ్యకాలంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టింది . వివిధ సంక్షేమ పథకాల నిమిత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12.38 లక్షల దరఖాస్తులు లబ్ధిదారుల నుండి అందాయి .ఇందులో అత్యధికంగా ఆసరా పెన్షన్ల కోసమే అధికారులకు దరఖాస్తులు చేరాయి ..ఇది ఇలా ఉండగా లక్షలాది నిరుపేదల ఆశలను నిలబెట్టే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందా లేక మరోసారి నిరీక్షణే మిగులుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

# పేదలకు ఆర్థిక భరోసా కల్యాణ లక్ష్మి



**భువనగిరి రూరల్**

షాదీ ముబారక్ కీలకం స్థానిక శాసనసభ్యులు కుంభం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పేద ప్రజల కుటుంబాల ఆర్థిక భాగం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మీ !! షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లో భాగంగాపట్టణానికి చెందిన 40 మంది, గ్రామీణ ప్రాంతాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు 64లక్షల, ఏడు వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూ విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# జిల్లా గ్రామీణ వైద్యుల వార్షికోత్సవ కరపత్రాల ప్రారంభోత్సవం



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఆత్మకూర్ మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 9వ వార్షికోత్సవం కరపత్రాలను సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య, గౌడ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రొయ్యల శంకర్, జిల్లా కమిటీ సభ్యుడు సుధాకర్ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు అండగా ఉండాలని ఆయన కోరారు ఈనెల 28వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలో మద్ది నర్సింహారెడ్డి గార్డెన్ లో 9వ వార్షికోత్సవం మహాసభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వైద్యులు పాల్గొనాలని పేర్కొన్నారు ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల షామెల్, మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వేల బాలకృష్ణ స్థానిక మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, రవికుమార్ ,జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి, హాజరవుతారని వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల వైద్యుల సంఘం జిల్లా నాయకుడు వంగ శ్రీను, మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ, మండల గౌరవ అధ్యక్షుడు ఆలపు ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవికిరణ్ ,జిల్లా నాయకులు అంబటి రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి ముసుకు నరేందర్, కమిటీ సభ్యులు అత్రి, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రంగంలోకి రఘు

**గరిడేపల్లి (హుజూర్నగర్), ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ లో కి చేరేందుకు ముహూర్తం ఖరారు

ఈనెల 26న హైదరాబాదులో కేటీఆర్ సమక్షంలో చేరిక

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన పిల్లుట్ల రఘు

: బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరేందుకు ప్రముఖ ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘుకు ముహూర్తం ఖరారైంది. గత కొన్ని సంవత్సరాలుగా హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఓజో ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గం యువకుల్లో, ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన పిల్లుట్ల రఘు బి.ఆర్.ఎస్ పార్టీలోకి చేరెందుకు రంగం సిద్ధమైంది. 2023 వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన పిల్లుట్ల రఘు ఎట్టకేలకు బిఆర్ఎస్ లో చేరనున్నారు. ఈనెల 26వ తేదీన ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్నగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ అధినేత కేటీఆర్ సమక్షంలో పిల్లుట్ల రఘు బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. మాజీ శాస నసభ్యులు శాం పూడి సైదిరెడ్డి అసెంబ్లీ ఎన్నికల అనంతరం బి ఆర్ ఎస్ పార్టీని వదిలి బిజెపి పార్టీలో చేరడంతో నియో జకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వానికి కొరత ఏర్పడింది. ఇప్పుడు పిల్లుట్ల రఘు చేరికతో నాయకత్వం కొరత తీరనుంది



# చలి వేంద్రాల ఏర్పాటు అభినందనీయం

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

వేసవి ఎండల నుంచి పాదాచారులు వాహన దారులకు ఉపశమనం కల్పించేలా బీ ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని నల్గొండ జిల్లా కలెక్టర్ బీ.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి పట్టణంలోని ఏడు ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి ప్రజలకు పంపిణీ చేసారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు ఆడావత్ అశోక్ నాయక్ , దేశిడి శ్రీలేఖశేఖర్ రెడ్డి, ఎండి మోయిజ్, బంటు శ్రీనివాస్, ఆంగోత్ చక్రి నాయక్, ఫారుక్ మొహమ్మద్, జావిద్, అవుట శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, జలంధర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అమలు చేయాలి

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండలంలో పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికులు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు రుణమాఫీ కాలేదని జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఏడి కలిసి రుణమాఫీ గాని చేనేత కార్మికులకు వెంటనే అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్ర లోన్ తీసుకున్న చేనేత కార్మికులకు లక్ష రూపాయల లోపు రుణాలని మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయాన్ని ఏడి దృష్టికి తీసుకెళ్లామని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఏలూరు సుదర్శన్ చేనేత నాయకుడు వెంకటేష్, రుణమాఫీ కానీ బాధితుడు రాపోలు స్వామి సాయిని పురుషోత్తం గుర్రం మల్లేష్, గుర్రం బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మిర్యాలగూడ గ్రామీణ ఏఈ అమర్ సింగ్ నాయక్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం టీక్య తండ లో ట్రాన్స్కో కేంద్రం 220కేవీ సబ్ స్టేషన్ మరమ్మతు పనుల నిమిత్తం వెంకటాద్రి పాలెం, ఇండస్ట్రియల్ ఏరియా, శ్రీనివాసనగర్, దుబ్బ తండ, తుంగపాడు , నల్లగట్టు తండ, లావుడి తండ, సామ్యగానీ తండ, టీక్య తండ, కేశవా నగర్ కాలనీ, కొత్తూరు, భాగ్య గోపాసముద్రం తండ , నందిపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న నందిపాడు, రవీంద్ర నగర్, ఐలాపురం, చిల్లాపురం, ట్యాంక్ తండ, కుంట కింది తండ,కొక్య తండ, మైసమ్మ తండ తది తర గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 10.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేసినట్టు మిర్యాలగూడ గ్రామీణ ఏఈ అమర్ సింగ్ నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయా గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ కోరారు.

# దేవస్థానంలో మొక్కు వస్త్రాలపై వివాదం..

## భక్తి వెనుక వ్యాపారం
## ఆరోపణలపై సమగ్ర విచారణకు
## డిమాండ్ చేస్తున్న నేతలు

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించే మొక్కు వస్త్రాల నిర్వహణపై తీవ్రమైన ఆరోపణలు వెలువడుతున్నాయి. భక్తి, విశ్వాసానికి ప్రతీకగా భావించే ఈ మొక్కు వస్త్రాల వ్యవహారంలో పారదర్శకత లోపించడం వల్ల దేవస్థానానికి కోట్ల రూపాయల నష్టం జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తులు సమర్పించే వస్త్రాలు నిజంగా దేవుడికి సమర్పించినవేనా? లేక బయట దుకాణాల నుంచి తెచ్చి విక్రయిస్తున్నవా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో దేవస్థానం అధికారులు స్వయంగా వేలం వేసి, భక్తులకు సగం ధరలకు వస్త్రాలు అందించేవారు. అయితే ఇటీవల సంవత్సరాల్లో టెండర్ల ద్వారా కాంట్రాక్టులకు అప్పగించడం వల్ల ధరలు నియంత్రణ తప్పి, వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు అమ్ముతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. గత



సంవత్సరం సుమారు రూ.52 లక్షలకు ఈ కాంట్రాక్టు కేటాయించగా, ఒక సంవత్సరం కాలపరిమితి ఉన్నప్పటికీ కేవలం కొన్ని నెలల్లోనే వ్యాపారం నడవడం లేదనే కారణంతో మూడు సంవత్సరాలకు పొడిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఇది 2028 వరకు అదే కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా, మొక్కు వస్త్రాల పేరుతో కొత్త వస్త్రాలను బయట నుంచి కొనుగోలు చేసి, వాటిని దేవస్థాన వస్త్రాలుగా చూపించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ అంశంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గతంలోనే ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై ఏఈఓ శంకర్ నాయక్ స్పందిస్తూ, ప్రస్తుతం కాంట్రాక్టర్ల వద్ద ఉన్న వస్త్రాలను స్వాధీన పరుచుకొని స్టోర్‌లో భద్రపరుస్తున్నామని, కొత్త కాంట్రాక్టర్‌కు వాటిని అప్పగిస్తామని తెలిపారు. అయితే టెండర్ కాలపరిమితి పూర్తయ్యాక మళ్లీ టెండర్లు నిర్వహించాల్సిందేనని నిబంధనలు చెబుతున్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి కాలపరిమితి పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు కొనసాగుతున్నాయి. స్థానిక రాజకీయ అండతోనే కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ కుమార్ కూడా స్పందిస్తూ, మొక్కు వస్త్రాల కాంట్రాక్టుల్లో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసానికి, సంప్రదాయానికి కేంద్రబిందువైన దేవస్థానంలో ఇలాంటి ఆరోపణలు రావడం కలవరపెడుతుండగా, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పారదర్శక చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## పలువురు నాయకుల హౌస్ అరెస్ట్

**రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

క్రషర్ వ్యవహారంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల సవాల్ ప్రతి సవాల్ వ్యవహారం లో పరిస్థితి విషమించకుండా, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ తప్పుతుందనే వచనలో ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పలువురు టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులను హౌస్ అరెస్టు చేశారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి



**రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలో గల క్రషర్ మిషన్ అక్రమ మైనింగ్ వ్యవహారంలో ఇటీవల జరుగుతున్న పరిణామాల ను దృష్టిలో ఉంచుకొని టిఆర్ఎస్ పార్టీ గ్రీవెన్స్ లో వినతి పత్రం సమర్పించగా కాంగ్రెస్ పార్టీ సవాల్ ను స్వీకరించి మంగళవారం క్రషర్ వద్దకు టిఆర్ఎస్ శ్రేణులు వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమ మైనింగ్ విషయంలో పూర్తి ఆధారాలతో వెళ్లాలనుకున్న తమను పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల నాయకులు దగ్గుల విష్ణు, పులి చంద్రమోళి, చింతల రాజు పాల్గొన్నారు.



## తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న సుధా గౌడ్



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మాజీ మున్సిపల్ చైర్మన్ సుధా హెమెందర్ గౌడ్ లోకకళ్యాణం కోసం ఆలేరు నియోజకవర్గ ప్రజలు బాగుండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ స్వామి కోరుకున్నట్టు ఆయన తెలిపారు. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్ల పాత్ర ఎంతో కీలకం

**ఆలేరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

జనాభా లెక్కల సేకరణలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని తాహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపులో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఫీల్డ్‌లో చాలా ఉపయోగపడతాయని చెప్పారు. సర్వేను జాగ్రత్తగా నిర్వహిస్తే రాబోయే తరాలకు మేలు జరుగుతుందని తెలిపారు. జనాభా లెక్కల సేకరణ ద్వారానే భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి అవసరమైన సమాచారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరుతూ, తమ ఇళ్లకు వచ్చే సిబ్బందికి సరైన సమాచారం అందించాలని సూచించారు. అలా చేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన బ్లాకులు, మ్యాపులను ముందుగానే పరిశీలించి ఫీల్డ్‌లోకి వెళ్లాలని సూచించారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ స్థాయిలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు దశమంత రెడ్డి, నాగేశ్వర్ రావు, లచ్చునాయక్, నరేష్, జ్యోతిర్మయి, జ్యోతి, నాగలక్ష్మి, ఏఎస్ఓ మహేష్, భవాని, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య..



**ఆలేరు, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు మమత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామంలోని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు అవసరమైన నోటు పుస్తకాలు, ఇతర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు లతా, లావణ్య, అంగన్వాడీ టీచర్ విజయ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, ఎఫ్ పి ఓ డైరెక్టర్ వస్పరి స్వామి, దొంతుల పవన్, కళ్యాణ్, లలితా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లకు నోటీసులు జారీ రాజాపేట ఏప్రిల్ 21 ప్రభాతవా రాజాపేట మండలం నమిల గ్రామ రెవెన్యూ పరిధిలోని రెండు అక్రమ వెంచర్లకు కార్యదర్శి జమీల్ నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లో లేఅవుట్ హద్దురాలను తొలగించాలని లేనిపక్షంలో గ్రామపంచాయతీ తరుపున తొలగించి అట్టి ఖర్చును వసూలు చేయనున్నట్లు సంబంధిత యజమానులకు నోటీసు ద్వారా హెచ్చరికలు జారీ చేశారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**రాజాపేట ఏప్రిల్ 20 ప్రభాతవార్త**



రాజాపేట మండలంలోని చల్లూరు, బొందుగుల, పారుపల్లి గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతులతో, నిర్వాహకులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతాన్ని ఆయనే స్వయంగా పరిశీలించారు. నిబంధనలకు లోబడి ధాన్యం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఆర్ ఐ నర్సింలు, పిఎసిఎస్ సెక్రటరీ సిల్వేరు శేఖర్ గౌడ్, ఉన్నారు.

## ఆలయంలో రామానుజుల తిరునక్షత్రోత్సవాలు





**యాదగిరిగుట్ట ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో రామానుజుల తిరునక్షత్ర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తిరునక్షత్ర ఉత్సవాలను జయంతి ఉత్సవాలను కూడా పిలుస్తారని ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. వీటికోసం ఆలయంలో ప్రత్యేకంగా ఆరుగురు అర్చకులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఉదయం సాయంత్రం స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి భగవద్రామా నుజల ప్రబంధ సేవా కాలం పారాయణం చేస్తారని ఆయన అన్నారు. అలాగే సాయంత్రం సమయంలో ప్రత్యేకమైన పురప్పాటు సేవలో ఆలయ తిరువీధు లలో వేద పండితుల పారాయణం సేవ చేస్తూ ఊరేగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాందూరు వెంకటా చార్యులు,శ్రీధరాచార్యులు, మాధవాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి చంద్రమోళి సీతారామా చార్యులు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులు చదువుకు చేయూత ...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ప్రథమ,ద్వితీయ,తృతీయస్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో 25000,15000,10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి దంపతులు.మంగళవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్షి ్మ రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగాఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు.పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000,10000,7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో ఆయనపట్ల కృతజ్ఞతభావం వ్యక్తం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.ఫౌండేషన్ చైర్పర్సన్ లక్షి ్మ మాట్లాడుతూ ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆకాంక్షి ంచారు.ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా సహాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు పాడి ఆవులు మృతి

**కొండమల్లేపల్లి,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

వద్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని సేవియా తండాకు చెందిన పేదరైతు బాణావత్ హన్యకు చెందిన రెండు ఆవులు పిడుగుపడి మృతి చెందిన మంగళవారంచోటుచేసుకుంది. ఆకస్మికంగా ఏర్పడిన వర్షం,గాలి కారణంగా పిడుగుపడి ఆవులు అక్కడిక్కడే మృతి చెందాయని బాధితులు తెలిపారు.దీంతో రైతు కుటుంబ తీవ్ర విషాదంలో మునిగింది. జీవనాధారమైన పశువులను కోల్పోవడంతో రైతు కుటుంబం ఆవేధన చెందింది.సంబంధిత అధికారులు,ప్రభుత్వం బాధిత రైతుకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## మల్లవరం పాఠశాలకు కలెక్టర్ నుండి అవార్డు

**తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

2025-2026 విద్యా సంవత్సరానికి మల్లవరం పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యతో కలిసి ప్రధానోపా

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెన్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను నేర్చుకొని విద్యా సంవత్సరాన్ని పూర్తి చేసుకున్నారని అన్నారు .రాబోవు కాలంలో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రతిమ ,ఉపాధ్యాయులు లావణ్య, రామలీల, రాజేశ్వరి, శైలజ ,కల్పన, శిరీష ,స్వీటీ రెడ్డి, కవిత, నవనీత, విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఎస్ ఉప్పు సాయికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఎలక్షన్ సమయంలో మహిళలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు, కిరణ్, గుగులోతు వినోద్ బుల్య మోళి ,జాలిగాం అఖిల్ రామ్ చరణ్, పనగట్ల మహేష్, పత్తి సాయి, మహేష్, నవీన్, ఒర్సు వంశీ ,లోకుల నిఖిల్ పాల్గొన్నారు

## నాంపల్లిలో వడగండ్ల వాన



**నాంపల్లి,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

నాంపల్లి మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం గాలి దుమారంతో కూడిన వడగండ్ల వాన మంగళవారం కురిసింది.దీంతో పండ్ల తోటలు దెబ్బ తినడంతోపాటు, వరి పంటలు నేల కొరిగాయి.రైతులకు కొంత మేరకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గాలి దుమారం,వర్షం రావడంతో ధాన్యం తడిసి రైతులు ఇక్కట్లు పడ్డారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహం..

**నాంపల్లి,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

నాంపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి గ్రూపులో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత పొందినవారికి 25 వేలు,ద్వితీయ 15 వేలు ,తృతీయస్థానం పొందిన విద్యార్థులకు 10 వేలు చొప్పున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,ఏరెడ్ల రఘుపతి రెడ్డి,కత్తి రవీందర్ రెడ్డి,వడ్లకొండ రమేష్,కలకొండ దుర్గయ్య,మాజీ ఎంపిటిసి కోరే ప్రమీల మురళి,నాయకులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట వర్తక సంఘాన్ని రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం





**యాదగిరిగుట్ట ఏప్రిల్ 21 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలోని దుకాణాల పేరుతో పాతుకుపోయిన వర్తక సంఘాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, విజిలెన్స్ అధికారి కృష్ణవేణి లను వేరువేరుగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కొండపైన దుకాణాలను ఏర్పాటు చేసుకొని వాటిని రెన్యువల్ చేస్తూ టెండర్ వేయకుండా వివిధ రాజకీయ పార్టీల అండదండలతో, ప్రభుత్వ అధికారాన్ని అడ్డం పెట్టుకొని భక్తులను ఇబ్బంది పెట్టడమే కాకుండా దేవస్థానంకు ఆదాయానికి గండి కొడుతున్నటువంటి వర్తక సంఘాన్ని తక్షణమే రద్దు చేసి స్థానిక యువకులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండోమెంట్ చట్టం ప్రకారం ఒక దుకాణాన్ని కూడా ఇన్ని సార్లు రేన్యువల్ చేయడం చట్ట విరుద్ధం అని ఆయన పేర్కొన్నారు. రేన్యువల్ కోసం భారీ ఎత్తున డబ్బులు చేతులు మారేందుకు సమయం ఆసన్నమైందని ఈసారి గనుక షాపులను రెన్యువల్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ శివరాత్రి శ్రీశైలం ,బోగా అజయ్ ,శ్రీనాథ్ ,విజయ్ ,ప్రవీణ్ శ్యామ్ పాల్గొన్నారు.

## తొమ్మిదవ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలి



**తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తొమ్మిదో వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తెలిపారు.మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా 9వ వార్షికోత్సవ మహాసభను నిర్వహిస్తున్నట్లు జిల్లాకు సంబంధించిన గ్రామీణ వైద్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి ,జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్, హాజరైతునట్లు గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య గౌడ్, మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు కసరబోయిన బాలయ్య, తదితరులు పాల్గొన్నారు



## వడదెబ్బతో బీఆర్ఎస్ నాయకుడి తల్లి మృతి.. నాయకుల నివాళులు



**అడ్డగూడూరు, ఏప్రిల్ 21 ప్రభాత వార్త:**

అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన ౹ ఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి తల్లి పూలమ్మ వడదెబ్బతో మృతిచెందారు. మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మానాయకుంట సర్పంచ్ దేశబోయిన నాగయ్య, ఉపసర్పంచ్ వరిగడ్డి లోకేష్, నాయకులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, వడకాల రణధీర్ రెడ్డి, కడారి సైదులు, మందుల కిరణ్, గజ్జెల్లి రవి, చిప్పలపల్లి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయా నివాళులు

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**



మండలంలో మధిర కాముని గూడెం గ్రామానికి చెందిన మాజీ అంగన్వాడి ఆయా కమ్మగాని సిద్ధమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి సర్పంచ్ బిసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్, పరామర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ , వార్డ్ మెంబర్ లోడి శ్రీనివాస్ నాయకులు లోడి శ్రీనివాస్, లోడి పరుషరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పెత్తనం కోసమే బీజేపీ కుట్ర

**మహిళ బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి**

**మాజీ ఎంపీపీ పాడి కల్పనాదేవి**

**పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త )**

మోడి ప్రభుత్వానికి మహిళలపై చిత్తశుద్ధి ఉంటే మహిళ బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అమలు చేయాలని మాజీ ఎంపీపీ పాడి కల్పనాదేవి ప్రతాప్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం తమ ఆధిపత్యాన్ని చాటుకునేందుకు డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టిందని అన్నారు. దీనికి మహిళ బిల్లును జోడిస్తూ ప్రవేశ పెట్టడం కుట్రలో భాగమే అని అన్నారు. మహిళల ఆదిపత్యాన్ని ఓర్వ లేక డీలిమిటేషన్ బిల్లుకు మహిళ బిల్లును లింకు పెట్టడం దుర్మార్గపు ఆలోచనే అని అన్నారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల తక్కువ జనాభా ఉన్న దక్షి ణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, ఆయా రాష్ట్రాలపై పెత్తనాన్ని చలాయించేందుకు బీజేపీ డీలిమిటేషన్ బిల్లు పెట్టిందనిఅన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రమాదాన్ని గుర్తించి తిప్పి కొట్టడంతో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర అభినందనీయమని అన్నారు. పార్లమెంట్ లో వీగిపోయింది డీలిమిటేషన్ బిల్లు మాత్రమే అని మహిళ రిజర్వేషన్ బిల్లు కాదని అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వానికి మహిళల పై చిత్తశుద్ధి ఉంటే 2023లో ఆమోదించిన మహిళ రిజర్వేషన్ బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇప్పుడు మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయానికి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ అమలు కోసం 40 సంవత్సరాల క్రితం నుంచే చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. అదే చిత్తశుద్ధి, అదే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పంచాయతీరాజ్ 73వ ఆర్టికల్ ద్వారా రాజ్యాంగ సవరణ చేసి (1992) దేశంలోని మహిళలకు పంచాయతీల్లో రిజర్వేషన్లు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, దీని ద్వారా దేశంలోని సుమారు 15 లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూరిందన్నారు. ఎస్సీ, ఎస్టీతో పాటు ఓబీసీలకు కూడా ఈ రిజర్వేషన్‌లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా మద్దతు తెలుపుతుందన్నారు.హైడ్రామా చేస్తోందని మండిపడ్డారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఐకేపీ ఆధ్వర్యంలో బీబీ నగర్ మండలంలోని అన్నంపట్ల, జైనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం సరైన మద్దతు ధర అందించేలా కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా



కొనసాగేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్, నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పంజాల శ్రీనివాస గౌడ్, సుర కంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, వాకిటి సంజీవరెడ్డి, దూడల మధు గౌడ్, మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోలు చేయాలని సిపిఎం డిమాండ్

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండలంలో ఐకెపి సెంటర్లలో ఇంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అమానుషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు కపురాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ ధ్యానం కొనుగోలు కేంద్రంలో రైతుల పోసిన ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు .అక్కడక్కడ ఇంతవరకు కొనుగోలు చేయకపోవడంపై రైతులు నిరుత్సాహపడుతున్నారని వాతావరణం అనుకూలించక వర్షాలతో ఎదురుగాలులు పంట పొలాలు నాశనమైతుందని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పొన్నగాని బిక్షపతి, పిల్లలమర్రి సీతారాములు, కరుణాకర్ రెడ్డి, దేవరపల్లి శంకర్ రెడ్డి, కప్ప మచ్చగిరి గాదగాని మల్లేశం ,రామ్ రెడ్డి ,పిచ్చమ్మ, పద్మ ,మంగమ్మ ,లక్ష ్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంతంగి ఉప మండలం హిందూ సమ్మేళనం

**చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవా**

చౌటుప్పల్ మండల పరిధి అరేగూడెంలో పంతంగి ఉపమండలం హిందూ సమ్మేళనం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహిళ ప్రవచనకర్త కౌముది తంగిరాల, ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ కార్యవహ్ మంత్రిప్రగడ శ్రీధర్, అన్నపూర్ణేశ్వరి పీఠదిపతులు శంకరనంద స్వామి లచే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు బాతరాజు ఆగయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ పీఠఅధిపతులు శంకరనంద స్వామి అనుగ్రహ భాషణం చేశారు.తల్లితండ్రులు కుటుంబంలో భారతీయ సంస్కృతినీ నేర్పించాలి.చరవాణిలు వీడి పిల్లలకు ధర్మం బోధించాలి.ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగురవేయాలి. భారతదేశాన్ని ప్రతి ఒక్కరూ



కాపాడాలి.ఔత్సహిక మహిళ ప్రవచన కర్త కౌముది తంగిరాల మాట్లాడుతూ.. దైవభక్తి కంటే దేశభక్తి గొప్పది అని అన్నారు. పంచిపరివర్తన్ వ్యక్తిగత జీవితంలో ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. మనిషి అంటే శరీరం మాత్రమే కాదు సమిష్టి అని తెలిపారు. ఆత్మ సుఖ త్యాగం ద్వారా లభిస్తుందన్నారు. సంస్కృతి సంప్రదాయలు అలవాటు చేసుకొని కుటుంబంలోనీ పిల్లలకు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి సభ్యులు, ఉపమండల ప్రజలు పాల్గొన్నారు

## భూమి పేదవాడికి ఆత్మగౌరవంతో సమానం'

**'నడికూడ, ఏప్రిల్ 21(ప్రభత వార్త):**

ప్రపంచ పుడమి తల్లి దినోత్సవ శుభాకాంక్షలు "భూమి పేదవాడికి ఆత్మగౌరవంతో సమానం" భూమి కొన్ని వేల సంవత్సరాల క్రితం ఏర్పడింది గా మనకు తెలుసు ఇలా ఏర్పడింది అనేదానికి ఖచ్చితమైన ఆధారాలు సామాన్యులుగా మనము చెప్పలేము ఈ భూమి అనేది ఈ విషయంలో ఒక గ్రహం సౌర కుటుంబంలో సూర్యుని నుండి మూడవ గ్రహంగా మనం చదువుకునే రోజుల్లో నుండి చెప్పుకుంటున్నాము ఈ గ్రహంలోనే మానవుడికి సమస్త జీవరాసులు జీవనం కొనసాగించడానికి అనుకూలమైన గ్రహం కొండలు గుట్టలు నీరుతో కూడిన మహాసముద్రాలు ఉన్నటువంటి గ్రహం ఈ భూమిని రైతుల దున్ని పంట పండిస్తారు అలాగే ఇది వారసత్వపు ఆస్తి మరి ముఖ్యంగా పేదవాడికి వారసత్వంగా ఆస్తి ఉండవచ్చు (ప్రభుత్వం ఇచ్చిన భూమి ఆస్తి) భూమిలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉండిపోయిన వ్యర్థపదార్థాల ద్వారా భూమిలో ఖనిజాలను బొగ్గు బంగారం ఇనుము అనేక రకాలైన మానజీవనానికి ఉపయోగపడే కనిజాలు లభించడం భూమి యొక్క ప్రత్యేకత భూమి పైన వ్యర్థాలు అనేకంగా పడవేస్తాము ప్లాస్టిక్ చెత్తాచెదరం పడవ ఇస్తాం భూమిపైన చెట్లు నాటడం ద్వారా ఆక్సిజన్ అలాగే చెట్ల ద్వారా వర్షాలు పడటానికి అవకాశం ఉంటుంది

**"భూమి ఎవరి చేతుల్లో ఉంది"**

అతి తక్కువ జనాభా ఉన్న వారి దగ్గర అధిక మొత్తంలో భూమి ఉన్నది అతి ఎక్కువ జనాభా ఉన్న వారి దగ్గర చాలా తక్కువ భూమి ఉన్నది మరి దేశానికి రాష్ట్రానికి కావాల్సిన టాక్సీలు కట్టడం తమ శ్రమను పెట్టి రాష్ట్రాలను దేశాన్ని కాపాడడం జరుగుతుంది కదా పేదవారు , వారికి ఎందుకు భూమి లేకుండా పోయింది ఇన్ని సంవత్సరాలుగా ఏ ఒక్కరు అయినా ప్రశ్నించిండ్రా, ఈ తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా డాక్టర్ విశారదన్ మహారాజు గారు పేదవాడిని గుర్తించి పక్క ఇంటి నిర్మాణ స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని వ్యవసాయ భూమి పట్టా చేసి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్కడు అడుగుతున్న నిరుపేదల నాయకుడు ప్రతి పేదవాడికి భూమిని పంచాలి భూమిని కాపాడాలి పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవడానికి భూమి ప్రతి ఒక్కరికి ఆస్తి హక్కుగా ఉండాలి లక్షల ఎకరాలు భూమి ఉన్న తెలంగాణలో భూమిని పంచరు భూమి పుత్రులు అని చెప్పుకుంటూ ఉంటాం మనం ఆగస్టు 9న ఆదివాసుల దినోత్సవం జరుపుకుంటాం మరి ఈ దేశ భూమి పుత్రులుగా చెప్పుకుంటున్నప్పుడు కనీసం భూమి కూడా లేకపోవడం ఎంత అన్యాయం ఎంత దౌర్భాగ్యం అప్పుడు మాత్రమే ప్రతి పేదవాడికి భూమి పంచగలం మాట్లాడితే రైతు రాజు కావాలంటారు కనీసం కూడు గూడు గుడ్డ లేనటువంటి ఆవాసానికి కూడా నోచుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో నేటి తెలంగాణ లోని మనం చూస్తున్నాం ఇక రైతు ఎలా రాజు అవుతాడు రైతు స్వరాజ్య వేదిక తెలిపిన ఘనంకాల ప్రకారం 70 లక్షల మంది పట్టాదారు రైతులు ఉంటే అందులో 25 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు అంటే ఇక్కడ ప్రభుత్వ పథకాలకు నోచుకోలేని కవులు రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది 80 శాతానికి పైగా కవులు రైతులే ఆత్మహత్యలు చేసుకున్నాను తెలుస్తుంది రాజ్యాంగ బద్ధంగా రాజకీయాలకు కనుక చేస్తే భూమి లేనోడికి భూమి పంచండి ఈ భూమి (పుడమి) తల్లి దినోత్సవం సందర్భంగా మీరు భూమిని పంచగలరా!కానీ మీరు పంచలేరు ఎందుకంటే భూమి ఏ ఆత్మగౌరవం,భూమి సంపదను సృష్టిస్తుంది,సంపద రాజకీయాన్ని సృష్టించగలుగుతుంది రాజకీయ ఎత్తుగడతో అధికారాన్ని చేజిక్కించుకుంటారు అధికారానికి వస్తారు అందుకని భూమిని పంచరు ఎన్ని ఎకరాల భూమి ఉందని రైతుభరోసా విడుదల చేస్తారు ఎవరి దగ్గర ఎక్కువ భూమి ఉంది రాజకీయ స్వలాభం కోసం చేస్తున్నటువంటి కుట్రబూరిత రాజకీయాలు భూమి పుడమి తల్లి దినోత్సవం సందర్భంగా మీరు ప్రభుత్వాలు పేదవాడిని గుర్తించి భూమిని పంచండి